
సమస్త ప్రక్షాళనం
ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..
SAMASTA PRAKSHALANAM TELUGU DAILY
Editor: J Bhaskar



ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 99 బుధవారం 25-02-2026 పేజీలు : 12 వెల : 2/-

- తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా
- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నిర్ణయం కోసం ఎదురుచూపు
- కేంద్రం తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ భేటీలో నిర్ణయం

# జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు బ్రేక్



తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే సూచనలు కనిపించడం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నందున, దానిపై స్పష్టత వచ్చాకే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై కీలక చర్చ జరిగినట్లు సమాచారం.

**స్థానిక ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్..** ఇటీవల రాష్ట్రంలో జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. సుమారు 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 80 శాతానికి పైగా స్థానాలను కైవసం చేసుకుని మంచి జోరు మీద ఉంది. ఇదే ఊపులో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు కూడా పూర్తి చేయాలని పార్టీ నాయకత్వం భావించింది. అయితే, ఎన్నికల హామీ అయిన బీసీ రిజర్వేషన్ల పెంపు అంశానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తాజా నిర్ణయంతో స్పష్టమవుతోంది. కేబినెట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును ఇప్పటికే కేంద్రానికి పంపామని, దానిపై ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచిచూద్దామని మంత్రులతో అన్నట్లు తెలిసింది. కేంద్రం నిర్ణయం తర్వాతే పరిషత్ ఎన్నికల ప్రక్రియను మొదలుపెట్టాలని, అప్పటివరకు ఆగడం మేలని సీఎం సూచించగా, మంత్రులు కూడా ఏకగ్రీవంగా అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దీంతో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేంత వరకు తెలంగాణలో పరిషత్ ఎన్నికల సందడి మొదలయ్యే అవకాశం లేదు.

### ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు?:

## రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

- ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్‌ను పరామర్శించిన కేటీఆర్
- గాంధీ కుటుంబానికి వేల కోట్లు పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై ఆరోపణ
- ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన వైనం
- రైతు బంధు, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ
- పాలనను వదిలేసి దోపిడీకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ధ్వజం
- సీఎం అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని నిలదీత



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి, దోపిడీయే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని, తెలంగాణ ప్రజల సొమ్మును ఢిల్లీలోని గాంధీ కుటుంబానికి తరలిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా సమస్యలపై కాకుండా, రేవంత్ రెడ్డి గాంధీ కుటుంబానికి సమర్పించుకుంటున్న వేల కోట్ల రూపాయల గురించే చర్చ జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. రెండేళ్ల కాలంలోనే ఢిల్లీకి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వద్ద వెయ్యి కోట్లు సిద్ధంగా ఉన్నాయంటే, రాష్ట్ర ప్రజల సొమ్మును ఇంకెన్ని వేల కోట్లు

మిగతా 2లో

### డీజీపీ ఎదుట లొంగిపోయిన

## మావోయిస్టు అగ్రనేతలు




తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేత దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిలు ఉన్నారు. లొంగిపోయిన నలుగురు మావోయిస్టులకు డీజీపీ రివార్డు చెక్కులను అందించారు.

**జగిత్యాల జైత్రయాత్రతో దేవ్‌జీ :** దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సెక్రటరీగా ఉన్నారు. తిప్పిరి తిరుపతి జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన వ్యక్తి. కోరుట్లలో ప్రాథమిక విద్య, కరీంనగర్‌లో ఇంటర్ విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ చేసేటపుడు విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కరీంనగర్, కోరుట్ల ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా పనిచేసిన తిరుపతి 1978లో జగిత్యాల జైత్రయాత్రతో ఆకర్షితుడయ్యాడు. అనంతరం1982లో సీపీఐఎంఎల్ పీపుల్స్ వార్‌లో చేరి 1984లో గణపతి సూచనలు చేయగా తిరుపతి,

మిగతా 2లో

- దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- మావోయిస్టు నేతలు అజ్ఞాతం వీడటంతో ముగిసిన దండకారణ్య పోరు
- మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగుబాటు
- లొంగిపోయిన వారిలో పొలిట్‌బ్యూరో, సెంట్రల్ కమిటీ సభ్యులు
- మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్మూలమైందని పోలీసుల ప్రకటన
- ఆరోగ్య సమస్యలతో లొంగిపోయినా, రాజకీయ జీవితం కొనసాగిస్తానని చెప్పిన దేవ్ జీ
- లొంగిపోయిన నేతలకు రూ.25 లక్షలు, రూ.20 లక్షల చొప్పున ప్రభుత్వ పునరావాసం



2లో

## ఆ రోజు ఎన్డీడీబీ నివేదిక ఆధారంగానే నేను కల్తీ నెయ్యిపై మాట్లాడాను

- రూ.234 కోట్లతో 59 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని ఆరోపణ
- కల్తీ అని తేలిన నివేదికను నాటి ఛైర్మన్ తొక్కిపెట్టారని సీఎం వెల్లడి
- నాటి టీటీడీ ఛైర్మన్ పీఏ రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారని ఆరోపణ
- గత ఐదేళ్లలో 2032 ఆలయాలపై దాడులు జరిగాయన్న చంద్రబాబు

### నేను ఇంకెన్నాళ్లు జీవించి ఉంటానో తెలీదు..

## ట్రంప్ భావోద్వేగం



2లో

- మార్-ఎ-లాగో ఘటనపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు
- తనపై చాలామంది కన్నేశారంటూ నిర్వేదం
- గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని వ్యాఖ్య

## చొక్కాలు విప్పడం కాదు.. మీ మంత్రి బాగోతాలే అసలైన నగ్నత్వం!.. ప్రధానిపై రాహుల్ గాంధీ నిప్పులు



2లో

- అమెరికా డీల్‌తో దేశాన్ని అమ్మేశారు.. ఆ ఎప్‌స్టీన్ లింకులే సిగ్గుచేటన్న కాంగ్రెస్ ఎంపీ
- ప్రధాని 'నగ్న రాజకీయాల' విమర్శను తిప్పికొట్టిన లోక్ సభ ప్రతిపక్ష నేత
- శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్యానికి పునాదులని వ్యాఖ్య



2లో

## మేం తట్టి లేపితేనే రివ్యూలా?'.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు

- బీఆర్ఎస్ హయాంలో దేవాదుల పనులు 90 శాతం పూర్తయ్యాయన్న హరీశ్
- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రేవంత్ ఫ్యూచర్ సిటీ కలలు కంటున్నారని వ్యాఖ్య
- ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తామని హెచ్చరిక

## కేరళ ఇకపై 'కేరళం'.. పేరు మార్పు ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేంద్రం ఆమోదం
- కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- మలయాళ ఉచ్చారణకు అనుగుణంగా పేరు మార్పు ప్రతిపాదన
- రాజ్యాంగ సవరణ ద్వారా అధికారికంగా మారనున్న పేరు



2లో



2లో

## ఆపరేషన్ ఆక్టోపస్... డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్

- 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో దేశవ్యాప్త సైబర్ ముఠా అరెస్ట్
- 16 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు.. 104 మంది అరెస్ట్
- నిందితులకు సహకరించిన బంధన్ బ్యాంక్ అధికారి కూడా అరెస్ట్
- దేశవ్యాప్తంగా 1,055 కేసుల్లో ₹127 కోట్ల మోసాలు చేసినట్లు గుర్తింపు
- ₹36 లక్షల నగదు, 204 మొబైల్ ఫోన్లు స్వాధీనం

## గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు: కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ కల్యాణ్

- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలన్న పవన్
- నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి
- తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు



2లో

# డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు




మల్లా రాజిరెడ్డి దండకారణ్యానికి వెళ్లారు.

**సెంట్రల్ మిలిటరీ కమిషన్ :** మహారాష్ట్ర దండకారణ్యంలో దేవ్‌జీ అజ్ఞాత జీవితం గడిపారని డీజీపీ పేర్కొన్నారు. తిరుపతి గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా దేవ్‌జీ పనిచేశాడని 2001లో సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొందినట్లు తెలిపారు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యి 2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన వివరించారు. మల్లోజుల వేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారని, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారని డీజీపీ వెల్లడించారు.

**రాజిరెడ్డిది మంథని శాస్త్రపల్లి గ్రామం :** మల్లా రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారని ఆయన స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రపల్లి గ్రామమని తెలిపారు. మల్లా రాజిరెడ్డిది వ్యవసాయ కుటుంబ నేపథ్యమన్న డీజీపీ 1975లో పెళ్లి తర్వాత భార్య రత్నమ్మతో అజ్ఞాతంలోకి వెళ్లారన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 1998లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రత్నమ్మ చనిపోయారని అన్నారు. మల్లా రాజిరెడ్డి 1974లో ఆర్ఎస్‌యూలో చేరి కిషన్‌జీ మావోయిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారన్నారు. 1980లో సీపీఐఎంఎల్ పీడబ్ల్యూ ప్రారంభించాక బొగ్గు గనుల ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు.

**జైలు నుంచి తప్పించుకుని :** 1988లో ఆదిలాబాద్ జైలు నుంచి మల్లా రాజిరెడ్డి తప్పించుకున్నారని అక్కడ మంగీ సారథ్యంలో ఈయన పనిచేసినట్లు డీజీపీ తెలిపారు. గడ్చిరోలిలో డివిజనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేసిన రాజిరెడ్డి 1987లో దండకారణ్య కమిటీ తొలి కార్యదర్శిగా ఎదిగి 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు.

2001లో సౌత్, వెస్ట్ రీజినల్ బ్యూరో ఇన్‌ఛార్జ్‌గా రాజిరెడ్డిని నియమించారని, 2007లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా, 2007లో కేరళలో అరెస్టై, 2009లో విడదల్యాయక మళ్లీ అజ్ఞాతవాసం బాట పట్టినట్లు వివరించారు. 2010-16 మధ్య సీవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా, 2017లో ఒడిశా రాష్ట్ర కమిటీ కార్యదర్శి, 2022 నుంచి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారని వెల్లడించారు.

"మేం ప్రజల సమస్యలపై వారి తరఫున కలిసి పనిచేస్తాం. పార్లమెంటరీ వ్యవస్థలోకి వెళ్లాలనేది మా ఉద్దేశం కాదు. ప్రజల సమస్యలపై జరిగే పోరాటాలను సంఘటితం చేయడం కోసం చట్ట పరిధిలో పనిచేయాలని లోతుగా ఆలోచించాం. అవకాశం ఉన్నప్పుడల్లా ప్రజల పోరాటాలకు మద్దతుగా నిలబడతామని హామీ ఇస్తున్నాం. మావోయిజం మాత్రం ఎప్పటికీ ముగిసిపోదు. ప్రపంచవ్యాప్తంగా అది అభివృద్ధి చెందుతూనే ఉంటుంది" -మల్లా రాజిరెడ్డితెలంగాణ, కేంద్ర ప్రభుత్వాల పునరావాస పథకం ప్రకారం, వీరికి లభించే మొత్తం రూ. 90 లక్షల నగదు బహుమతిని చెక్కుల రూపంలో చెల్లిస్తారు. అలాగే తెలంగాణ పోలీసు శాఖ, తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం కింద వీరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే అందిస్తామని డీజీపీ తెలిపారు.

**రాజకీయ జీవితం కొనసాగిస్తా: దేవ్ జీ**

ఈ సందర్భంగా మావోయిస్టు నేత దేవ్ జీ మాట్లాడుతూ, అనారోగ్య కారణాల రీత్యా తాను రహస్య జీవితాన్ని వదిలి బహిరంగ జీవితంలోకి రావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

అయితే, ఇది కేవలం వ్యక్తిగత జీవితం కోసం కాదని, ప్రజల సమస్యలపై చట్టబద్ధమైన పద్ధతుల్లో (లీగల్ ఫ్రేమ్‌వర్క్‌లో) పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. "దశాబ్దాల తరబడి నేను నమ్మిన సిద్ధాంతం గైడెన్స్‌గా ఇకపై రాజకీయ జీవితాన్ని కొనసాగించాలనుకుంటున్నాను" అని ఆయన అన్నారు.

విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన నేరుగా సమాధానం ఇవ్వలేదు. తొందరపడి మాట్లాడితే అపార్థాలకు, అనవసరపు చర్చలకు దారితీస్తుందని, తన భవిష్యత్ రాజకీయ జీవితానికి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతోనే ప్రస్తుతం అన్ని విషయాలు పంచుకోలేకపోతున్నానని వివరించారు.

త్వరలోనే ఇంటర్వ్యూల రూపంలో అన్ని ప్రశ్నలకు వివరంగా సమాధానమిస్తానని హామీ ఇచ్చారు. ఈ పరిణామం తెలంగాణలో మావోయిస్టు ఉద్యమ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆ రోజు ఎన్డీడీబీ నివేదిక ఆధారంగానే నేను కల్తీ నెయ్యిపై మాట్లాడాను

తాను ఎన్డీయే సమావేశంలో టీటీడీ కల్తీ నెయ్యి గురించి మాట్లాడింది జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్డీడీబీ) ఇచ్చిన నివేదిక ఆధారంగానేనని ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభలో స్పష్టం చేశారు. మంగళవారం అసెంబ్లీలో 'కల్తీ నెయ్యి' వ్యవహారంపై జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో (టీటీడీ) జరిగిన అక్రమాలను, వ్యవస్థలను నిర్వీర్యం చేసిన తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఎవరికి ఏ కష్టం వచ్చినా వేంకటేశ్వరస్వామిని మొక్కుకుంటాం. అలాంటిది 2019-24 మధ్య స్వామివారికి జరిగిన అపచారం పట్ల ఎంతో ఆవేదన చెందాం. దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని పోరాడితే మాపైనే కేసులు పెట్టి వేధించారు. అందులో నేనూ బాధితుడినే. రామతీర్థంలో రాముడి తల నరికితే అక్కడికి వెళ్లినందుకు నాపై కేసు పెట్టారు" అని గుర్తుచేశారు. తనపై 23 క్లేమోర్ మైన్స్ దాడి జరిగినప్పుడు శ్రీవారే తనను కాపాడారని, ఆయన సేవలో ఉంటేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని తాను బలంగా నమ్ముతానని ఉద్వేగంగా ప్రసంగించారు.

**సిండికేట్‌గా ఏర్పడి కుట్ర**

గత ప్రభుత్వ పెద్దల అండతో ఒక సిండికేట్‌గా ఏర్పడి ఈ కల్తీ నెయ్యి కుట్రకు పాల్పడ్డారని చంద్రబాబు ఆరోపించారు. "టెండర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా మార్చి, నాణ్యతా ప్రమాణాలను తగ్గించారు. 2022 మే నెలలోనే భోలేబాబా సంస్థ నెయ్యి నాణ్యతపై ఫిర్యాదు అందింది.

ఆగస్టులో సీఎఫ్టీఆర్ఐ ల్యాబ్ రిపోర్టులో 'బీటా సిటోస్టెరాల్'తో నెయ్యి కల్తీ జరిగిందని స్పష్టంగా తేలినా, నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆ నివేదికను తొక్కిపెట్టారు. ఒకవేళ ఆరోజే చర్యలు తీసుకుని ఉంటే ఇంత అపచారం జరిగేది కాదు" అని విమర్శించారు. ఈ కల్తీ నెయ్యితో సుమారు 20.01 కోట్ల లడ్డూలను తయారుచేసి భక్తులకు విక్రయించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కుంభకోణంలో భాగంగా నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఏకంగా రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారని, నకిలీ సర్టిఫికెట్లతో టెండర్లు దక్కించుకుని ఏఆర్ డైరీ నుంచి ఈ కల్తీ నెయ్యి సరఫరా చేశారని చంద్రబాబు ఆరోపించారు. "టీటీడీలోని సాంకేతిక నిపుణులకు ఖరీదైన ఫోన్లు ఎరవేసి కల్తీకి గేట్లు తెరిచారు. సిట్ దర్యాప్తులో లంచాల వివరాలతో కూడిన డైరీ, మోనో గ్లిసరైట్, ఎసిటిక్ యాసిడ్ లాంటి రసాయనాల డ్రమ్ములు బయటపడ్డాయి," అని వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ అంశంపై సిట్ వేయాలని భావిస్తే, వైసీపీ నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లి దానిని అడ్డుకునే ప్రయత్నం చేశారని, కానీ కోర్టు సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించిందని గుర్తుచేశారు.

**హిందూమతంపై ప్రణాళికాబద్ధ దాడి**

గత ఐదేళ్ల పాలనలో కేవలం నెయ్యి కుంభకోణమే కాదని, హిందూమతంపై, దేవాలయాలపై ప్రణాళికాబద్ధంగా దాడి జరిగిందని చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

"తిరుమలకు వెళ్లే ఆర్టీసీ బస్సు టికెట్లపై జెరుసలేం యాత్ర అంటూ అన్యమత ప్రచారం చేశారు. అసలు లేని పింక్ డైమండ్ చోరీ అయిందని నాపై దుష్ప్రచారం చేసి శ్రీవారి ప్రతిష్ఠను దిగజార్చారు. టీటీడీ బోర్డును 85 మంది సభ్యులతో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు.

పరకామణిలో చోరీ జరిగితే దాన్ని సెటిల్ చేసేందుకు ప్రయత్నించి, దేవుడి హుండీ వ్యవహారాన్ని చులకన చేశారు. తిరుమలలో డిక్లరేషన్‌పై సంతకం చేయకుండా దౌర్జన్యంగా వ్యవహరించారు" అని గత ఘటనలను ఏకరువు పెట్టారు. 2019-24 మధ్య రాష్ట్రవ్యాప్తంగా 2032 దేవాలయాలపై దాడులు జరిగాయని, రామతీర్థంలో రాముడి విగ్రహం శిరచ్ఛేదం, అంతర్వేది, బిట్రగుంట రథాల దగ్ధం, దుర్గగుడి వెండి సింహాల చోరీ వంటి ఘటనల్లో ఒక్కరిపైనా సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో దేవాలయాలపై దాడులకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, దోషులను కఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే టీటీడీ ఈవోను నియమించి ప్రక్షాళన చర్యలు చేపట్టామని, ఎన్డీడీబీ నివేదిక ఆధారంగానే తాను కల్తీ జరిగిందని చెప్పానని స్పష్టం చేశారు.

# మేం తట్టి లేపితేనే రివ్యూలా?.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు

తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరోసారి తారాస్థాయికి చేరింది. ఈరోజు వరంగల్ పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల జాప్యంపై ఆయన నిప్పులు చెరిగారు. "మేము క్షేత్రస్థాయికి వచ్చి తట్టి లేపితేనే ముఖ్యమంత్రి నిద్ర లేస్తున్నారని... మేము ప్రాజెక్టులను విజిట్ చేసిన వెంటనే ఆయన రివ్యూలు నిర్వహిస్తున్నారు" అంటూ ఎద్దేవా చేశారు.

దేవాదుల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును హరీశ్ రావు ఎండగట్టారు. తమ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, ఒక్క ఎకరా భూమిని కూడా సేకరించలేదని, కొత్తగా ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని విమర్శించారు. దేవాదుల తమకు మొదటి ప్రాధాన్యత అని చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు పొంతన లేదని, కేవలం డెడ్ లైన్లు మార్చుకుంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

పేదల ఆరోగ్యం కోసం కేసీఆర్ 'హెల్త్ సిటీ' నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం 'ఫ్యూచర్ సిటీ' కలలు కంటున్నారని హరీశ్ రావు విమర్శించారు.

కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతోనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను అటకెక్కించారని ఆరోపించారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి దయనీయంగా మారిందని, ఏడాదిన్నరగా గుండె ఆపరేషన్లు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాము ఏర్పాటు చేసిన మూడు ఆక్సిజన్ ప్లాంట్లలో ప్రస్తుతం ఒక్కటి కూడా పనిచేయకపోవడం ఈ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

పాలనలో విఫలమైన ప్రభుత్వంపై ఇకనుంచి రాజీలేని పోరాటం చేస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. "రెండేళ్లు ఓపిక పట్టాం.. ఇక గల్లా పట్టి అడుగుతాం" అంటూ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. అసెంబ్లీలో కెమెరాలు తిప్పకుండా, మైకులు కట్ చేయకుండా తమతో చర్చించే దమ్ము ముఖ్యమంత్రికి ఉందా అని సవాల్ విసిరారు. అభివృద్ధి పనుల్లో ఇదే నిర్లక్ష్యం కొనసాగితే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్షలకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి. హరీశ్ రావు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, వారిని చూస్తేనే విసుక్కుంటోందని ఆరోపించారు. ఇవాళ వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను ఇతర బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ తెచ్చామని, జర్నలిస్టులకు పూర్తి ఉచితంగా సేవలు అందించామని గుర్తుచేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జర్నలిస్టుల సంక్షేమం కోసం రూ.100 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బడ్జెట్లలో జర్నలిస్టులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ప్రశ్నించారు.

రెండున్నరేళ్లలో ఒక్కరికైనా కొత్త అక్రిడిటేషన్ కార్డు ఇచ్చారా? అని ప్రభుత్వంపై హరీశ్ రావు ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా వెంటనే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగానే జర్నలిస్టుల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్‌కు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని, లేకపోతే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకంతో సమానంగా జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను కూడా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఆపరేషన్ ఆక్టోపస్... డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్

హైదరాబాద్ పోలీసులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో, దేశంలోని 16 రాష్ట్రాల్లో విస్తరించిన అతిపెద్ద సైబర్ నేరాల ముఠా గుట్టురట్టు చేశారు. పెట్టుబడులు, ట్రేడింగ్, 'డిజిటల్ అరెస్ట్' వంటి మోసాలతో అమాయక ప్రజల నుంచి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న ఈ నెట్‌వర్క్‌కు చెందిన 104 మందిని అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్ వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.



ఇటీవలి కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయి. అమాయకులను నమ్మించి, భయపెట్టి, వారి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో డీసీపీ (సైబర్‌క్రైమ్స్) వి. అరవింద్ బాబు నేతృత్వంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు (జబ్రూా) ఈ మోసాలపై లోతైన దర్యాప్తు చేపట్టారు. నేరగాళ్లు బాధితుల నుంచి దోచుకున్న సొమ్మును మళ్లించడానికి ఉపయోగిస్తున్న 151 బ్యాంకు ఖాతాలను గుర్తించారు. ఈ ఖాతాల ఆధారంగా దేశవ్యాప్తంగా విస్తరించిన ముఠా వివరాలను ఛేదించారు. ఈ భారీ నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకిలించేందుకు 32 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారుల నేతృత్వంలోని ఈ బృందాలు 10 రోజుల పాటు మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో ఏకకాలంలో మెరుపుదాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో మొత్తం 104 మందిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో 86 మంది 'మ్యూల్ అకౌంట్ హోల్డర్లు' ఉన్నారు. వీరు తమ బ్యాంకు ఖాతాలను కమీషన్ కోసం సైబర్ నేరగాళ్లకు అప్పగించారు. మరో 17 మంది ఈ ఖాతాలను సేకరించి ముఠా సూత్రధారులకు అందించే ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ ముఠాతో కుమ్మక్కై నకిలీ ఖాతాలు తెరిచేందుకు సహకరించిన బంధన్ బ్యాంకుకు చెందిన ఓ రిలేషన్‌షిప్ మేనేజర్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

అరెస్టయిన ఈ నిందితులకు దేశవ్యాప్తంగా నమోదైన 1,055 సైబర్ ఫ్రాడ్ కేసులతో సంబంధం ఉన్నట్లు తేలిందని, ఈ మోసాల మొత్తం విలువ సుమారు రూ.127 కోట్లు ఉంటుందని కమిషనర్ తెలిపారు. నిందితుల నుంచి రూ.36 లక్షల నగదు, 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్ కార్డులు, 234 డెబిట్/క్రెడిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు, 152 బ్యాంకు పాస్‌బుక్‌లు, 56 కంపెనీ స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (స్పెషల్ బ్రాంచ్) ఎస్.ఎం. విజయ్ కుమార్, డీసీపీ అరవింద్ బాబు పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ విజయవంతమైందని కమిషనర్ ప్రశంసించారు. సైబర్ నేరాల పట్ల 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబిస్తున్నామని, ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ముఠాలోని ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశామని, సైబర్ నేరగాళ్లకు సహకరించే బ్యాంకు అధికారులు, మ్యూల్ ఖాతాదారులతో సహా ఎవరినీ వదిలిపెట్టేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

## ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు?: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

మింగేశారో అర్థం చేసుకోవాలని అన్నారు. "ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా? లేక నీ అబ్బ సొమ్మా? ఎక్కడి నుంచి తెచ్చావు?" అని ముఖ్యమంత్రిని ఉద్దేశించి కేటీఆర్ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజల కష్టార్జితాన్ని దోచుకుని గాంధీ కుటుంబానికి కప్పం కడతారా అంటూ మండిపడ్డారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అగాధంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో డిసెంబర్‌లోనే రైతుల ఖాతాల్లో చేరే రైతుబంధు నిధులు, మార్చి నెల వచ్చినా ఇప్పటికీ అందించలేకపోయారని ఎద్దేవా చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి, రుణమాఫీ చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేవని దుయ్యబట్టారు. కనీసం రైతులు పండించిన జొన్న, పత్తి పంటలను కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన చరిత్ర రేవంత్ రెడ్డిదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి ఇంత బాహాటంగా అవినీతికి పాల్పడుతుంటే ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏం చేస్తున్నాయని ఆయన నిలదీశారు.

## నేను ఇంకెన్నాళ్లు జీవించి ఉంటానో తెలీదు.." ట్రంప్ భావోద్వేగం

మార్-ఎ-లాగో రిసార్ట్‌లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. "నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ (జీవించి) ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా?" అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని ఆయన గుర్తుచేశారు. "బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం" అని చమత్కరించారు.

**అసలేం జరిగింది..** ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల ప్రాంతంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు.

**గతంలోనూ ట్రంప్ పై హత్యాయత్నం..** ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా వెల్లడైంది.

## గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు: కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ కల్యాణ్

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ నిందించలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు.

అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దోషులను వెనకేసుకు రాకుండా, చట్ట ప్రకారం విచారణకు సహకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఎన్డీఏ సమావేశంలో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) నివేదికను ప్రస్తావించిన తర్వాతే తనకు పూర్తి వివరాలు తెలిశాయన్నారు.

**పాల చుక్క లేకుండా రసాయనాలతో నెయ్యి**

సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలోని అంశాలను పవన్ కల్యాణ్ సభలో వివరించారు. లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్, ప్రమాదకర రసాయనాలతో దాన్ని తయారు చేశారని సిట్ తేల్చి చెప్పిందన్నారు. ఈ కేసులో 36 మందిని నిందితులుగా చేర్చారని, ఇది శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రగా సిట్ అభివర్ణించిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితోనే తయారయ్యాయని టీటీడీ రికార్డులు చెబుతున్నాయని, తద్వారా 11 కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఈ కల్తీ నెయ్యితో చేసినవేనని ఆయన పేర్కొన్నారు.

**టెండర్ నిబంధనల మార్పుతోనే కుట్ర**

గత ప్రభుత్వ హయాంలో తమకు నచ్చిన సంస్థలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకే ప్రణాళిక ప్రకారం టెండర్ నిబంధనలను నీరుగార్చారని పవన్ ఆరోపించారు. నెయ్యి సరఫరా చేసే సంస్థకు ఉండాల్సిన కనీస వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలన్న నిబంధనను తొలగించారని, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి కుదించారని వివరించారు. ఈ మార్పుల తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్న 'భోలే బాబా', 'వైష్ణవి డైరీస్' వంటి సంస్థలకు కనీస అర్హతలు కూడా లేవని సిట్ చార్జిషీట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు.

**ఇది హిందూ ధర్మంపై దాడి**

ఈ వ్యవహారంపై తాను స్పందించకపోవడం పట్ల పశ్చాత్తాపంతోనే దీక్ష చేశానని పవన్ గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందూ ధర్మంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. "ఇదే ఘటన ఏ ఇతర మతానికి జరిగినా దేశం, ప్రపంచం గగ్గోలు పెట్టేవి. హిందువులు కులాల పేరుతో విడిపోయి ఉండటం వల్లే మన ధర్మంపై దాడులు జరుగుతున్నప్పుడు తీవ్రత ఉండటం లేదు. ఇతర మతాల వారి ఐక్యతను చూసి మనం నేర్చుకోవాలి," అని అన్నారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తున్న వారు తిరుమల వెళ్లి ఆ స్వామి కళ్లలోకి ఎలా చూడగలరని ప్రశ్నించారు. శ్రీకృష్ణదేవరాయులు తన ఆముక్త మాల్యదలో చెప్పిన పద్యాన్ని ఉటంకిస్తూ, దేవుడి సొమ్ముపై ఆశ ఉన్నవారికి ఆలయ అధికారం ఇవ్వరాదని, అలా ఇస్తే రాజ్యమే నాశనమవుతుందని ఆ పద్యం చెబుతోందని, గత ప్రభుత్వంలో సరిగ్గా అదే జరిగిందని పవన్ విమర్శించారు. ఈ పాపానికి పాల్పడిన దోషులు ఎవరైనా వారికి శిక్ష పడాల్సిందేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ ఏకకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

## చొక్కాలు విప్పడం కాదు.. మీ మంత్రి బాగోతాలే అసలైన నగ్నత్వం!.. ప్రధానిపై రాహుల్ గాంధీ నిప్పులు

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ చేసిన అర్ధనగ్న నిరసనలను ప్రధాని మోదీ 'నగ్న రాజకీయాలు' (నంగీ రాజ్‌నీతి) అని విమర్శించగా, దానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పదునైన సమాధానం ఇచ్చారు. ప్రధాని విమర్శలను ఆయన వైపుకే మళ్లిస్తూ.. అసలైన సిగ్గుచేటు ఏంటో రాహుల్ వివరించారు.

**అసలైన సిగ్గుచేటు ఏది?..** "నరేంద్ర మోదీ గారూ, అహింసతో కూడిన శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్యానికి పునాదులు. మా కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడం సిగ్గుచేటని మీరు అంటున్నారు. కానీ, సెక్స్ అఫెండర్ జెఫ్రీ ఎప్ స్టీన్ ఫైల్స్ లో మీ పేరు, మీ స్నేహితుడి పేరు, మీ కేంద్ర మంత్రి పేరు బయటపడటం కంటే సిగ్గుచేటు మరొకటి ఉంటుందా? దీనికి మీరు ఏం సమాధానం చెబుతారు?" అని రాహుల్ నిలదీశారు.

**దేశాన్ని అమ్మేశారు..** అమెరికాతో ట్రేడ్ డీల్ ద్వారా మీరు దేశాన్ని అమ్మేశారని, ఆ రహస్య ఒప్పందమే దేశానికి అసలైన అవమానమని రాహుల్ ధ్వజమెత్తారు. గాంధీజీ, భగత్ సింగ్ చూపిన పోరాట మార్గాన్ని అనుసరిస్తుంటే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోందని ఆయన ప్రశ్నించారు. నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులను వేధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

**ఇదీ నేపథ్యం..** ఇటీవల వెలుగులోకి వచ్చిన 'ఎప్ స్టీన్ ఫైల్స్' లో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేరు ఉన్నట్లు వస్తున్న ఆరోపణలను అస్త్రంగా చేసుకున్న రాహుల్ గాంధీ.. ప్రధాని చేసిన 'నగ్న రాజకీయాల' విమర్శను తిప్పికొట్టారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అవమానించవద్దని ఆయన హితవు పలికారు.

# ఎమ్మెల్యేను దూషిస్తే.. ఖబడ్దార్..!

# కాంగ్రెస్‌పై బురదజల్లడం మానుకోండి

- ప్రజా విశ్వాసం కోల్పోయింది మీరే
- మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి
- వచ్చే మూడేళ్లలో అభివృద్ధి చేసేది కాంగ్రెస్సే

మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు.




**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 24/తాండూర్.** తాండూరు, : తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని దూషిస్తే ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి హెచ్చరించారు. మంగళవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నాయకులు అబ్దుల్ రవూఫ్, సర్దార్ ఖాన్, మాజీ కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, జుబేర్ లాలలు మీడియాతో మాట్లాడారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేసిన వాఖ్యలను ఖండించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఆదరణ, ఎన్నికల్లో విజయాలను చూసి ఓర్వలేక, జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. తాండూరు అభివృద్ధికి, ప్రజల కోసం, పార్టీ కోసం పనిచేస్తన్న ఎమ్మెల్యేపై, కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ, ఎంపీ, పంచాయతీ, మున్సిపల్ ఎన్నిల్లో ప్రజలు తిరస్కరించినా బుద్దిరావడంలేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల కమీషన్ ఇచ్చిన నివేధిక మేరకు కాంగ్రెస్ పార్టీ 41శాతం విజయాలు సాధించిందని తెలిపారు. 52వేల ఓట్లలో కాంగ్రెస్‌కు 21వేల ఓట్లు వచ్చాయని, బీఆర్ఎస్‌కు 18వేలు రాగా బీజేపీ గల్లంతు అయ్యిందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అవగాహన లేని చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్‌లను తెస్తే తాండూరు ఎమ్మెల్యే ప్రజలకు న్యాయం చేస్తారని నమ్మి హాట్రిక్ కౌన్సిలర్లుగా గెలిచిన వారికి అవకాశం కల్పించారని అన్నారు.

# కాంగ్రెస్ అంటేనే పేదవాడి ప్రభుత్వం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.





**మీర్జాపూర్‌లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్.**

**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. 24/పరిగి.** పూడూరు మండలం మీర్జాపూర్ గ్రామంలో మంగళవారం ఉదయం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ "కాంగ్రెస్ అంటేనే పేదవాడి ప్రభుత్వం" అని పేర్కొన్నారు. పేదలకు అండగా నిలుస్తూ పింఛన్ల వ్యవస్థను కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రారంభించిందని గుర్తు చేశారు. అలాగే పేదవాడికి తినడానికి తిండి ఉండాలంటే సంవత్సరానికి వందరోజుల పని ఉండాలని,అందుకే ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కూలీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం మీర్జాపూర్ గ్రామంలో పర్యటించి కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులు, లబ్ధిదారులను అడిగి తెలుసుకుని, నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిందితులను అరెస్టు చేయకుంటే ఆందోళన ఉధృతం.





**అంబేద్కర్ విగ్రహం ధ్వంసం పై రోడ్డెక్కిన ప్రజా సంఘాలు.**

**సమస్త ప్రక్షాళనం మోమిన్ పేట్: ఫిబ్రవరి 24** మోమిన్ పెట్ లో భారీ ర్యాలీ, మానవహారం అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. మోమిన్ పేట్ మండలం, అమ్రాది కలాన్ గ్రామంలో గత శనివారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహంపై కొందరు దుండగులు దాడి చేసి ధ్వంసం చేసిన ఘటన విధితమే. మూడు రోజులు గడుస్తున్నా ఇంకా నిందితులను గుర్తించడంలో పోలీసులు వహిస్తున్న నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర నాయకులు నడిమిదొడ్డి శ్రీనివాస్, బుద్ధ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు బేగరి నర్సింలు, మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం అంటే రాజ్యాంగం పైన దాడి చేయడమే అవుతుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలపై గౌరవం లేని వ్యక్తులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తమైన అంబేద్కర్ భావజాలాన్ని ఇలాంటి చిల్లర చేష్టల ద్వారా నిలువరించలేరని స్పష్టం చేశారు. ఈ దేశంలో నూటికి 85 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అగ్రకుల మహిళలకు అంబేద్కర్ నిలువెత్తు జీవితం అన్నారు. ఈ వర్గాల సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన అంబేద్కర్ విగ్రహాన్ని చూసి మనువాదులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ ఆలోచనను ఆపడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై వారి జీవితాలను నిలబెడుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం సమిష్టి ఉద్యమాలు చేస్తారని తెలిపారు. సమ సమాజం వల్లనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్న అంబేద్కర్ భావజాలాన్ని సహించలేని ఉన్మాద శక్తులు ఈ సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. కానీ భారతదేశ బహుజనుల ముందు ఇవి ఏమాత్రం సాగవని హెచ్చరించారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ఈ విషయంలో నిందితులను గుర్తించకపోవడం పోలీసుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి 24 గంటలలో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీనిని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాది కలాన్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎవాన్, ఆనందం, అమోస్, మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత పార్టీ నాయకులు కుల దురహంకారంతో పసికూన హత్య, మహిళలు, దళితులు, బీసీలపై దాడి సిగ్గుచేటు. ప్రగతిశీల మహిళాసంఘం. రాష్ట్ర కార్యదర్శి వై గీత.



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 24/.వికారాబాద్.** తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత పార్టీ నాయకుల వల్ల జరిగిన ఈ దారుణ ఘటన సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మేర మల్లన్న జాతర సందర్భంగా చాకలి కుటుంబంపై అగ్రకుల దౌర్జన్యం ప్రదర్శించి, తల్లి పొత్తిలో ఉన్న పసికందును కాళ్లతో తన్ని, గొంతు నులిమి చంపడం అమానుషం. క్రూరత్వానికి, కుల దురహంకారానికి నిదర్శనంగా ఉన్న ఈ ఘటనను ప్రగతిశీల మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. ప్రగతిశీల మహిళా సంఘం ఈ ఘటనను కేవలం ఒక కుటుంబంపై జరిగిన దాడిగా కాకుండా, మహిళల గౌరవంపై, దళిత, బీసీ సమాజంపై, మానవ హక్కులపై జరిగిన దాడిగా చూస్తోంది. ఏమాత్రం జవాబుదారీతనం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ, నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తోంది.

దైవ దర్శనం కోసం వచ్చిన ఆ కుటుంబం తమ దగ్గర డబ్బులు లేవని, బయట నుంచే దర్శనం చేసుకుంటామని చెప్పినా వినకుండా ఆధిపత్య కుల, వర్గ అహంకారంతో దళిత మహిళను అసభ్య పదజాలంతో దూషించడం, ఆమెను, ఆమె భర్తను గదిలో బంధించి కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. ఒక తల్లి కళ్లముందే పసికందును హత్య చేయడం మానవత్వానికే మచ్చ, అత్యంత క్రూరత్వం. ఈ ఘటన జరిగి ఐదు రోజులు గడిచినా కూడా నిందితులను అరెస్ట్ చేయకపోవడం అత్యంత ఆందోళనకరం. అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో నిందితులు తప్పించుకుంటున్నారనే వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రతిపక్ష నేతలు తమ మౌనంతో ఇటువంటి నేరాల పట్ల, సామాజిక అణచివేత పట్ల ఆమోదాన్ని తెలియజేస్తున్నాయి. మహిళలపై, అణగారిన వర్గాలపై జరుగుతున్న ఇలాంటి దాడులు సమాజానికి ప్రమాదకర సంకేతాలు ఇస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, కులనిర్మూలనకు పోరాడాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని ప్రగతిశీల మహిళా సంఘం కోరుతోంది.

డిమాండ్లు:

1. పసికందు హత్యకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.
2. ఈ ఘటనపై వేగంగా న్యాయ విచారణ జరగడానికి ప్రత్యేక/ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలి.
3. బాధిత కుటుంబానికి సముచిత న్యాయం చేయడంతో పాటు ఆర్థిక సహాయం అందించాలి.
4. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.
5. కుల వివక్ష, మహిళలపై హింసను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

**ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం...**

**బిజెపి కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి..**



**సమస్త ప్రక్షాళనం – గుమ్మడిదల** ఎల్లప్పుడూ మున్సిపల్ లోని దోమడుగు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఆయా శాఖల అధికార యంత్రాంగం సహకారంతో శాయశక్తుల పరిష్కరించడానికి కృషి చేస్తానని నూతన బిజెపి కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దోమడుగు గ్రామ అభివృద్ధి పనులను పరుగులెక్కించడానికి మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్ సహకారంతో ముందు వరసలో ఉంటామని తెలిపారు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, సహకారంతో గ్రామంలోని మహిళలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్తామన్నారు త్వరలో గ్రామస్తుల సహకారంతో కార్యచరణను రూపొందించుకొని గ్రామంలోని మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసుకుంటామన్నారు.

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.**





**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 24/** మర్పల్లి మండల కేంద్రంలోని మజీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ రంజాన్ ఉపవాస దీక్షల విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ గార, ముందుగా ప్రార్ధనలలో పాల్గొని అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి మంగళవారం ఉపవాస దీక్షను విరమింపచేసారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లింలు ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి.

**విద్వేషాలు రెచ్చగొట్టే మతోన్మాదులకు పసిబిడ్డ హత్య కనపడట్లేదా?**

**అంబేద్కర్ విగ్రహం ముందు కేవిపిఎస్ ప్రజాసంఘాల నిరసన.**

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య.**



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 24/తాండూర్.** తాండూర్ :నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆగ్రామ అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షించాలని,ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యానేరం క్రింద కేసు నమోదు చేసి తక్షణమే రిమాండ్ చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు మంగళవారం తాండూర్ పట్టణం లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ముందు కేవిపిఎస్ సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని,పోలీసుల నిర్లక్ష్య వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో కుల వివక్ష అగ్రకుల దురహంకారానికి రెండు నెలల పసిబిడ్డ హత్యగావించబడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కుమ్మెర గ్రామములో మల్లయ్య జాతరలో అట్టడుగు తరగతులకు ప్రవేశాన్ని అడ్డుకొని వివక్ష పాటించడమే కాకుండా మహిళలని చూడకుండా నానా బూతులు తిట్టి అవమానించారని చెప్పారు. ఇదేమిటని సోషల్ మీడియాలో ప్రశ్నించిన గణేష్ అనే రజక యువకుడిని మూడున్నర గంటల పాటు ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు ఒక గదిలో నిర్బంధించి చితకబాదారని చెప్పారు తన భర్తను కొట్టొద్దని కాళ్ళ మీద పడి మౌనిక బతిమిలాడి వేడుకున్న కాళ్లతో తన్నారే కానీ కనీసం కనికరించలేదని చెప్పారు. 8 మంది అగ్రకుల దురహంకారులు కాళ్లతో తొక్కి పసిబిడ్డను పొట్టన పెట్టుకున్నారని అత్యంత అమానవీయ క్రూరమైన చర్యకు పాల్పడ్డారని చెప్పారు. ఈ ఘటనపై పోలీసుల ప్రేక్షక పాత్ర హంతకులను రక్షించే విధంగా ఉందన్నారు బాధితులకు చట్టబద్ధంగా న్యాయం చేయాల్సిన పోలీసులు బాధితుల పైన అక్రమ కేసులు పెట్టారని నిందితులు ఎనిమిది మంది కాగా కేవలం నలుగురిని మాత్రమే అరెస్ట్ చేశారని మొత్తం హంతకులందరిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేశారు హత్య జరిగితే అటేమ్ టు మర్డర్ కేసు పెట్టడం అన్యాయమైన చర్య అన్నారు.పసిబిడ్డ హత్య జరిగింది కాబట్టి హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని 103 సెక్షన్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద ఘటన జరిగితే జిల్లా కలెక్టర్ ఎస్పీ ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం ఆ గ్రామాన్ని సందర్శించాలని ఉన్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లకు హంతకులైన శ్రీనివాస్ రెడ్డి మరికొందరు దగ్గర బంధువులు కావడం వల్ల పోలీసులు కేసును నిర్లక్ష్యం చేయడం జరుగుతుందన్నారు.ఎంపీ మల్లు రవి ఈ ఘటనపై ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించడం లేదని విమర్శించారు.మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో కోవాబన్ అమ్ముకునే అమాయక పేదవాడి పై మత విద్వేషం చిమ్మిన మతోన్మాదులు పసిబిడ్డ హత్య వారి కంటికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు మత కొట్లాటలు పెట్టడం తప్ప మానవీయతను గుర్తించలేరని విమర్శించారు అగ్రకుల హిందువులు నిమ్న కుల హిందువులను చంపితే ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాదుల విధానం చంపిన హంతకుల పక్షమేనని వారి చర్య రుజువు చేసిందన్నారు.సీఎం స్వంత జిల్లాలో ఈ దారుణం జరిగితే సీఎం ఎందుకు స్పందించడం లేదని విమర్శించారు తక్షణమే హంతకులందరిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప,ఎస్ సి ఎస్ టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య, తాండూర్ నియోజకవర్గం ఇంచార్జి ఎండీ సాదిక్,ఎం ఆర్ పి ఎస్ టౌన్ అధ్యక్షులు బలరాం,నాయకులు నరేష్,జైపాల్,ప్రకాష్,శ్రీకాంత్, ఎల్లప్ప,కుర్వ సంఘం నాయకులు బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.




**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 24/** జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అన్ని జిల్లాల కలెక్టర్లతో, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

వికారాబాద్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ సుదీర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అడిషనల్ ఎస్ పి రాము నాయక్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీ.ఎస్ రామకృష్ణారావు సూచించారు.ప్రశ్నపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు అవి చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను సీఎస్ దృష్టికి తెచ్చారు.

ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మొత్తం 16400 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 13579 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని,144పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని సూచించామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించామన్నారు.

ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకున్నామని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని అవగాహన కల్పించామని అన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్ విద్యాధికారి శంకర్ నాయక్, డీఈఓ రేణుకా దేవి, డీపీఓ జయసుధ, ఆర్టిసి ఆర్.ఎం నమ్రత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో బీరోలు గ్రామ స్వతంత్ర సర్పంచ్ మోముల సుధాకర్.



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 24/ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో, కోట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీరోలు గ్రామ స్వతంత్ర సర్పంచ్ మోముల సుధాకర్, వార్డు సభ్యులు, అనుచరులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ సంగారెడ్డి, కార్యకర్తలు.తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలను సన్మానించిన ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్.



**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. 24/** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో టైక్వాండో విభాగంలో పరిగి పట్టణానికి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఈ పోటీల్లో చీ. సాయిరాం స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి గోల్డ్ మెడల్ గెలుచుకోగా, చీ. ఆకాష్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో సిల్వర్ మెడల్ అందుకున్నారు.ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు మరియు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు విజేతలను ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు.కష్టపడి సాధించిన ఈ విజయంతో పరిగి పేరు రాష్ట్ర స్థాయిలో నిలిచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

## జిల్లా లో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సుపరింటేన్డెంట్ పూర్తి బాద్యత వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.




**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 24/** వికారాబాద్ : మంగళవారం ఐ డి ఓ సి సమావేశం హాలు నందు విద్యా శాఖ అధ్వర్యంలో చీఫ్ సుపరింటేన్డెంట్ మరియు మండల విద్యాధికారులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూజిల్లా లో జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.పదోవ తరగతి పరీక్షలు మార్చి14.03.2026 నుండి ప్రారంభం అవుతాయని,ఏప్రిల్ 16 వరకు పదోవ తరగతి పరీక్షలు జరుగుతాయని ,జిల్లా లో 69 పరీక్ష సెంటర్ లు ఏర్పాటు చేయడం జరుగిందని, ఉదయం 9.30 నుండి మద్యాహ్నం 12.30 గంటల వరకుపరీక్షలు ఉంటాయని, విద్యార్థులందరూ వారి వారి హాల్ టికెట్లు సరిచూసుకోవాల్సిందని , అదేవిధంగా విద్యార్థులందరూ పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగానే సందర్శించి, ప్రతిరోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా సూచించారు.విద్యార్థులు మరియు పరీక్షలను నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు మరియు సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోను తీసుకు రాకూడదని సూచించారు.పరీక్ష కేంద్రంలో మరియు పరిసరాల్లో సెల్ ఫోన్ లు పూర్తిగా నిషేదించినట్లుగా తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు మొత్తం 13579 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎక్కడ కూడా చిన్న సమస్య రాకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెళ్లాలని, పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు ఎవరిని కూడా పరీక్ష హాలు లోకి అనుమతించరాదని, మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వరాదని తెలిపారు.పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు.పదవ తరగతి పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సమావేశం లో డిఈఓ రేణుకాదేవి, రామ్ రెడ్డి, ఏ.సి జి.ఇ, మండల విద్యాదికారులు , ప్రదానోపాద్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముబారక్‌పూర్ పాఠశాలలో విద్యార్థులకు భోజన ప్లేట్ల బహుకరణ సేవకు పెద్ద మనసే తప్ప పదవి అక్కర్లేదని నిరూపించిన రత్నమొల్ల రవీందర్ రెడ్డి





**సమస్త ప్రక్షాళనం - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, ఫిబ్రవరి 24:** సమాజ సేవ చేయడానికి అధికార పీఠాలు, రాజకీయ పదవులు అవసరం లేదని, కేవలం ఆపన్న హస్తం అందించాలనే విశాల హృదయం ఉంటే చాలని వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం పుల్ మామిడి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త రత్నమొల్ల రవీందర్ రెడ్డి మరోసారి నిరూపించారు. మంగళవారం ముబారక్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 25 మంది విద్యార్థులకు ఆయన స్వయంగా భోజన ప్లేట్లను బహుకరించి తన ఉదారతను చాటుకున్నారు. ఎటువంటి అధికారిక పదవిలో లేకపోయినప్పటికీ, నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ముఖ్యంగా విద్యార్థుల అవసరాలను గుర్తించి ఆదుకోవడంపై ఆయనకు సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. రవీందర్ రెడ్డి గారి ఈ చొరవ విద్యార్థుల ముఖాల్లో ఆనందాన్ని నింపడమే కాకుండా, స్థానికులకు గొప్ప సేవా స్ఫూర్తిని అందించింది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ గారు మాట్లాడుతూ, రవీందర్ రెడ్డి గారి దాతృత్వం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, ముఖ్యంగా మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు సౌకర్యవంతంగా భోజనం చేయడానికి ఈ ప్లేట్లు ఉపయోగపడతాయని కొనియాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమక్షంలో రవీందర్ రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. నిస్వార్థంగా సమాజ హితం కోరే ఇలాంటి వ్యక్తుల స్ఫూర్తితో మరికొంత మంది దాతలు ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు. గతంలో కూడా ఆయన పాఠశాలకు బెంచీలు అందించడం, పరిసరాల పరిశుభ్రతకు తోడ్పడటం, అంగన్‌వాడీ మరియు పంచాయతీ ఆవరణల్లో సి.సి. బెడ్ వేయించడం వంటి అనేక గ్రామాభివృద్ధి పనులు చేపట్టారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని రవీందర్ రెడ్డి గారు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.

# జూలూరుపాడులో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు.

ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ రైతు భరోసా డబ్బులు రబీ సీజన్ సంబంధించి 6000 రూపాయలు డిసెంబర్ లో ఇవ్వాల్సిన డబ్బులు ఈరోజు వరకు కూడా రైతులు అకౌంట్లో పడలేదు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్రాంతికి రైతు భరోసా డబ్బులు రైతులు అకౌంట్లో వేస్తానని చెప్పినారు ఆ తర్వాత ఎన్నికల కోడ్ ఉంది ఫిబ్రవరి 17వ తారీకు కచ్చితంగా రైతుల అకౌంట్లో డబ్బులు వేస్తానని చెప్పినారు. ఇంతవరకు రైతుల అకౌంట్లో డబ్బులు పడలేదు ఒక ముఖ్యమంత్రి మాటకి విలువ లేకుండా పోయినది. రెండు లక్షల పైన ఉన్న రైతులందరికీ కూడా మాఫీ చేస్తానని ఈరోజు వరకు కూడా మాఫీ చేయలేదు. పాని నకల్ మీద తీసుకున్న రుణాలు ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు. వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు భరోసా నిధులు, కౌలు రైతులకు 15000 రూపాయలు ఇస్తానని ఈరోజు వరకు వ్యవసాయ కూలీలకు కౌలు రైతులకు ఒక నయా పైసా కూడా ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం యూరియా తెలంగాణ రాష్ట్రానికి కావలసిన యూరియా కంటే ఎక్కువ ఇచ్చి మరియు రాబోయే అవసరాలకు కూడా బఫర్ స్టాకు కూడా యూరియా ఉంది కానీ తెలంగాణ ప్రభుత్వం ఒక యాప్ పెట్టి యాప్ లో బుక్ చేసుకో అని చెబుతున్నారు. కానీ ఏ సొసైటీలో చూసినా జీరో స్టాక్ చూస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అవసరమైతే అప్పుడు తీసుకపోయే విధంగా యూరియాని అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, జిల్లా నాయకులు నున్న రమేష్, బిజెపి మండల అధ్యక్షులు భూక్య రమేష్, మాజీ మండల అధ్యక్షులు సిరిపురపు ప్రసాద్, తెల్లం నరసింహారావు, నిమ్మటూరి రామారావు,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సిరిపురపు పుల్లారావు, గోపాల్ రావు, నర్వనేని కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.



# వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి



## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు

:10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ, విద్య, వైద్య, పోలీస్, మున్సిపల్, విద్యుత్, రవాణా శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 163 బి.ఎన్.ఎస్.ఎస్. సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలు తెరిచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రశ్నపత్రాల రవాణాలో పోలీస్ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిబ్బంది, సి సి కెమెరాలు, త్రాగునీరు, మూత్రశాలలు, వెలుతురు సరిపడా ఉండేలా చూసుకోవాలని, ఫర్నిచర్ పరిశీలించుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ లను అనుమతించడం జరగదని తెలిపారు. క్లాక్ రూమ్, కంట్రోల్ రూమ్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలు ముగిసిన తర్వాత ఉపాధ్యాయులు వార్షిక పరీక్షలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అల్పాహారం పథకం క్రింద సెంట్రాలైజ్డ్ కిచెన్ ఏర్పాటు కొరకు 21 జిల్లాల నుండి భూ వివరాలు అందించడం జరిగిందని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్షించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో భోజన శాలల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. రాష్ట్ర సరిహద్దులలో గల పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. 10వ తరగతి పరీక్షల కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 703 మంది రెగ్యులర్, 45 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టిసారిస్తున్నామని, విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష నిబంధనలను పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి, ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 108 కలశాలతో కోటి తలంబ్రాల దీక్ష కరపత్రాలవిష్కరన





## భక్త మార్కండేయ దేవాలయం వారి ఆధ్వర్యంలో రాములోరి కల్యాణ తలంబ్రాల్లో పాల్గొనండి భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

భద్రాచలం సీతారాముల కల్యానికి గోటి తలంబ్రాలు అందించడానికి కొండపాక గ్రామం సిద్ధమైందని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. దీనికి సంబందించిన కరపత్రాలు మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా కొండపాక భక్త మార్కండేయ దేవాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 26తేదీ గురువారం నాడు 108 కలశాలతో భద్రాచలం నుండి వస్తున్న గోటి తలంబ్రాలకు స్వాగతం పలికి, భక్తితో ఓలిచి అందజేయనున్నారని ఇట్టి పుణ్య క్రతువులో అందరు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయం కమిటీ అధ్యక్షులు మంతెన నాగరాజ, ఆనంద్, భరత్, యాదగిరి, రఘు, నవీన్, చంద్రమౌళి, రవీందర్, వెంకటేశం, బాలయ్య, శ్రీహరి, ప్రసాద్, రాకేష్ విజయ్, చరణ్, నాగరాజు, కిషన్ మరియు మార్కండేయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలిబీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు డిమాండ్ చేశారు. యాసంగి వరి నాట్లు పూర్తి అయి రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేయడంలో జాప్యం చేయడం తగదని, ఇప్పటికైనా భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని 2 లక్షల రుణమాఫీ సైతం పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ



చైత్రమాసంలో పౌర్ణమి తరువాత శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 7న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు,గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.

కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం అనగా ఈ రోజున (24.02.2026) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.


ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

## ఆత్మవిశ్వాసంతో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలి డాక్టర్.దేశబోయిన నర్సింహులు



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే విద్యా ర్థిని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాసి విజయం సాధించాలని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ , జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్.దేశబోయిని నర్సింహులు సూచించారు. మంగళవారం ఆయన మాట్లా డుతూ నేడు బుదవారం నుండి ప్రారంభం కానున్న సందర్భంగా మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో పరీక్షలలు రాసి మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. అలాగే ఇంటర్మీడియట్ మీ బంగారు భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా వ్రాసి మీ తల్లిదండ్రులకు, గ్రామానికి మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.

# 300 కోట్ల లావణ్య పట్టా భూమిని కాపాడాలని జాయింట్ కలెక్టర్ ను కలిసిన ఆకుల సతీష్












**13 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి హైడ్రా కంచవేయాలన్న ఆకుల సతీష్**

**కబ్జా వెనుక ఎవరు ఉన్నా క్రిమినల్ కేసులు పెట్టాలన్న ఆకుల సతీష్**

నిజాంపేట సర్కిల్ పరిధిలోనినిజాంపేట్ గ్రామం సర్వే నం. 325/ఏ, బి, సి లోని 13 ఎకరాల ప్రభుత్వ లావణ్య పట్టా భూమిని రక్షించడానికి మళ్లీ హైకోర్టులో బాచుపల్లి రెవిన్యూ అధికారులు అప్పీల్ దాఖలు చేయాలని అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి సీనియర్ నాయకులు ఆకుల సతీష్ ముదిరాజ్ ఫిర్యాదు చేయడంతో అడిషనల్ కలెక్టర్ తక్షణమే స్పందించి హైకోర్టులో అపిలు వేసి ప్రభుత్వ భూమిని కాపాడడానికి బాచుపల్లి రెవిన్యూ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ గ్రామం సర్వే నం. 325/ఏ ,బి, సి లో సుమారు 13 ఎకరాల లావణ్య పట్టా ప్రభుత్వ భూమి ప్రైవేట్ వ్యక్తుల అధీనంలోకి వెళ్లే ప్రమాదం నెలకొంది. ఈ భూమి విలువ సుమారు రూ. 300 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.

గతంలో ఎమ్మార్వోలు ఈ భూమి యాజమాన్య హక్కులు మరియు హెచ్ఎండీఏ అనుమతులపై అభ్యంతరాలు వ్యక్తం చేయగా, కొందరు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్లు (డబ్ల్యూ పి నెంబర్ . 11920/2020, 11110/2020 & 11897/2020) దాఖలు చేశారు. అయితే గత మూడు సంవత్సరాలుగా సంబంధిత రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ సరైన రికార్డులు సమర్పించకపోవడం వల్ల, ఇటీవల హైకోర్టు ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు సమాచారం.అదేవిధంగా, ఆగస్టు 2020లో అప్పటి బాచుపల్లి ఎమ్మార్వో ఈ భూమి ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ, ఎలాంటి ఎన్వోసీలు లేకుండానే హెచ్ఎండీఏ అనుమతి (నంబర్. 00024/ఎల్ ఓ/పి ఎల్ ఓ/హెచ్ఎండిఏ/2018) తీసుకున్నారని పేర్కొని, భూమిని నిషేధిత జాబితాలో చేర్చాలని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి లేఖ రాశారు.ప్రస్తుతం ఈ విలువైన ప్రభుత్వ భూమిపై నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశముండడంతో, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తక్షణమే

13 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాలని పూర్తి ఆధారాలతో హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని భూమి ప్రైవేట్ వ్యక్తుల అధీనంలోకి వెళ్లకుండా అడ్డుకోవాలని కాపాడిన స్థలాన్ని

ప్రజా ప్రయోజనం కోసం మినీ స్టేడియం లేదా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించాలి కోరారు.. ఈ ప్రభుత్వ భూమి ప్రవేట్ వ్యక్తులకి చేరే విధంగా అధికార పార్టీ నేతలు చక్రం తిప్పడం బాధాకరమని, అంతేకాకుండా కోర్టు తీర్పు వెలబడగానే ప్రగతి నగర్ కు చెందిన ఒక బడ పటేల్ ఈ స్థలం కొంటానని వెళ్లడం చూస్తే ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోయిందని, ప్రభుత్వం, హైడ్రా అధికారులు, రెవెన్యూ అధికారులు దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, పండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కార్మికుల గతంలో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేస్తూ డిమాండ్




(గ్రామ దండోరా న్యూస్ )అంగన్వాడి కార్మికుల గతంలో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేస్తూ డిమాండ్

అంగన్వాడీ కార్మికుల కు గతంలో గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా రెండవ రోజు సున్నిపెంటలోని స్టోర్స్ సెంటర్ నందు రిలే నిరాహార దీక్షల సందర్భంగా ఆ సంఘం అధ్యక్షురాలు కాశమ్మ ట్రెజరర్ వరలక్ష్మి మరియు ఏఐటియుసి నాయకులు ఓబులయ్య అన్వర్ భాష మల్లికార్జున తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మరియు గ్రాడ్యుటి చట్టం వీరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా నానా రకాల యాప్లు తీసుకొచ్చి పని భారం పెరిగినప్పటికీ పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని అన్నారు మరియు అంగన్వాడీ కార్మికులకు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు ఈ నిరార్ దీక్షలు ఫిబ్రవరి 23 నుండి 27 వరక సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని అలాగే మార్చి 2 నచలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టడానికి వెనకాడబోమని హెచ్చరించారు ఈ

నిరాహార దీక్షలో ఈరోజు శివకుమారి జయమ్మతోపాటు 15 మంది పాల్గొన్నారుజెక్కు

అంగన్వాడీ కార్మికుల కు గతంలో గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా రెండవ రోజు సున్నిపెంటలోని స్టోర్స్ సెంటర్ నందు రిలే నిరాహార దీక్షల సందర్భంగా ఆ సంఘం అధ్యక్షురాలు కాశమ్మ ట్రెజరర్ వరలక్ష్మి మరియు ఏఐటియుసి నాయకులు ఓబులయ్య అన్వర్ భాష మల్లికార్జున తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మరియు గ్రాడ్యుటి చట్టం వీరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా నానా రకాల యాప్లు తీసుకొచ్చి పని భారం పెరిగినప్పటికీ పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని అన్నారు మరియు అంగన్వాడీ కార్మికులకు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు ఈ నిరార్ దీక్షలు ఫిబ్రవరి 23 నుండి 27 వరకు కొనసాగుతాయని అప్పటికి ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని అలాగే మార్చి 2 నచలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టడానికి వెనకాడబోమని హెచ్చరించారు ఈ నిరాహార దీక్షలో ఈరో×జజు శివకుమారి జయమ్మతోపాటు 15 మంది పాల్గొన్నారు

# నీతి ఆయోగ్ సీఈఓగా నిధి ఛిబ్బర్‌కు అదనపు బాధ్యతలు

**ప్రస్తుత సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం పదవీకాలం పూర్తికావడంతో నియామకం**

**ప్రస్తుతం నీతి ఆయోగ్ డీఎంఈఓ డైరెక్టర్ జనరల్‌గా ఛిబ్బర్**

**నిధి ఛత్తీస్‌గఢ్ కేడర్‌కు చెందిన 1994 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి**

కేంద్ర ప్రభుత్వ విధాన రూపకల్పనలో కీలకమైన నీతి ఆయోగ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ)గా సీనియర్ ఐఏఎస్ అధికారిణి నిధి ఛిబ్బర్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుత సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం మూడేళ్ల పదవీకాలం మంగళవారంతో ముగియడంతో ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.ప్రస్తుతం నీతి ఆయోగ్ పరిధిలోని డెవలప్‌మెంట్ మానిటరింగ్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫీస్ (డీఎంఈఓ) డైరెక్టర్ జనరల్‌గా నిధి ఛిబ్బర్ పనిచేస్తున్నారు. ఈ హోదాలో కొనసాగుతూనే ఆమె సీఈఓగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఛత్తీస్‌గఢ్ కేడర్‌కు చెందిన 1994 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి అయిన ఆమె, గతంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఛైర్‌పర్సన్‌గా పనిచేసి కీలక సంస్కరణలు చేపట్టారు.పదవీ విరమణ చేసిన బీవీఆర్ సుబ్రహ్మణ్యం, 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్య సాధన కోసం రాష్ట్రస్థాయి పాలన, డిజిటల్ పరివర్తనపై దృష్టి సారించారు. 1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన గతంలో ప్రధానమంత్రి కార్యాలయం, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ప్రపంచ బ్యాంకులో పనిచేశారు. అలాగే, జమ్మూకశ్మీర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కూడా సేవలందించారు.

## అనుమతులు లేని నిర్మాణాలను సీజ్ చేసిన పట్టణ ప్రణాళిక సిబ్బంది

**అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదన్న ఏసిపి ప్రసిద**




నిజాంపేట సర్కిల్ 58 పరిధిలోని బాచుపల్లి బైరుని చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్ పరిధిలోకి వచ్చే ప్లాట్ నెం. 46, సర్వేనెంబర్ నెం. 61 & 62 వద్ద అనుమతులు లేకుండా సెల్లార్ తవ్వి నిర్మాణాలు చేపడుతున్నాడంతో స్థానిక ప్రజలు ఫిర్యాదులు చేయడంతో నిజాంపేట సర్కిల్ పట్టణ ప్రణాళిక అధికారిని ప్రసిద ఆధ్వర్యంలో నిర్మాణాన్ని సీజ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి బైరన్ చెరువు ఎఫ్టీఎల్లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులు అందడంతో వాటిని పరిశీలించి ఇది అక్రమ నిర్మాణమని తెలియడంతో మంగళవారం నాడు అట్టి నిర్మాణాన్ని సీజ్ చేశామని తెలిపారు. ఎటువంటి అక్రమ నిర్మాణాలు జరిగిన ఉపేక్షించేది లేదని తప్పనిసరిగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేను బాధ్యతలు తీసుకున్నప్పటినుండి అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే వాటిని సీజ్ చేస్తున్నామని తెలిపారు. అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేయడంతో స్థానిక ప్రజలు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇంచార్జ్ ఆఫీసర్ ప్రతాప్ సింగ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు




)దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) కళానికేతన్ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, తాండవనృత్యకరి, గజవదన, దేవిస్తుతి తదితర గీతాలకు శరణ్య, ఆరాధ్య, వైష్ణవి, హైందవి, పూర్వజ, మనస్వి, శ్రీవర్తిక తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## నిందితులను అరెస్టు చేయకుంటే ఆందోళన ఉధృతం


**- అంబేద్కర్ విగ్రహం ధ్వంసం పై రోడ్డెక్కిన ప్రజా సంఘాలు**



**- మోమిన్ పేట్ లో భారీ ర్యాలీ, మానవహారం**

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. మోమిన్ పేట్ మండలం, అమ్రాది కలాన్ గ్రామంలో గత శనివారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహంపై కొందరు దుండగులు దాడి చేసి ధ్వంసం చేసిన ఘటన విధితమే. మూడు రోజులు గడుస్తున్నా ఇంకా నిందితులను గుర్తించడంలో పోలీసులు వహిస్తున్న నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర నాయకులు నడిమిదొడ్డి శ్రీనివాస్, బుద్ధ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు బేగరి నర్సింలు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం అంటే రాజ్యాంగం పైన దాడి చేయడమే అవుతుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలపై గౌరవం లేని వ్యక్తులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తమైన అంబేద్కర్ భావజాలాన్ని ఇలాంటి చిల్లర చేష్టల ద్వారా నిలువరించలేరని స్పష్టం చేశారు. ఈ దేశంలో నూటికి 85 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అగ్రకుల మహిళలకు అంబేద్కర్ నిలువెత్తు జీవితం అన్నారు. ఈ వర్గాల సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన అంబేద్కర్ విగ్రహాన్ని చూసి మనువాదులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ ఆలోచనను ఆపడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై వారి జీవితాలను నిలబెడుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం సమిష్టి ఉద్యమాలు చేస్తారని తెలిపారు. సమ సమాజం వల్లనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్న అంబేద్కర్ భావజాలాన్ని సహించలేని ఉన్మాద శక్తులు ఈ సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. కానీ భారతదేశ బహుజనుల ముందు ఇవి ఏమాత్రం సాగవని హెచ్చరించారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ఈ విషయంలో నిందితులను గుర్తించకపోవడం పోలీసుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి 24 గంటలలో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీనిని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాది కలాన్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎవాన్, ఆనందం, అమోస్, మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 300 కోట్ల లావణ్య పట్టా భూమిని కాపాడాలని జాయింట్ కలెక్టర్ ను కలిసిన ఆకుల సతీష్












### 13 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి హైడ్రా కంచవేయాలన్న ఆకుల సతీష్

### కబ్జా వెనుక ఎవరు ఉన్నా క్రిమినల్ కేసులు పెట్టాలన్న ఆకుల సతీష్

నిజాంపేట సర్కిల్ పరిధిలోనినిజాంపేట్ గ్రామం సర్వే నం. 325/ఏ, బి, సి లోని 13 ఎకరాల ప్రభుత్వ లావణ్య పట్టా భూమిని రక్షించడానికి మళ్లీ హైకోర్టులో బాచుపల్లి రెవిన్యూ అధికారులు అప్పీల్ దాఖలు చేయాలని అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి సీనియర్ నాయకులు ఆకుల సతీష్ ముదిరాజ్ ఫిర్యాదు చేయడంతో అడిషనల్ కలెక్టర్ తక్షణమే స్పందించి హైకోర్టులో అపిలు వేసి ప్రభుత్వ భూమిని కాపాడడానికి బాచుపల్లి రెవిన్యూ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ గ్రామం సర్వే నం. 325/ఏ ,బి, సి లో సుమారు 13 ఎకరాల లావణ్య పట్టా ప్రభుత్వ భూమి ప్రైవేట్ వ్యక్తుల అధీనంలోకి వెళ్లే ప్రమాదం నెలకొంది. ఈ భూమి విలువ సుమారు రూ. 300 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.

గతంలో ఎమ్మార్వోలు ఈ భూమి యాజమాన్య హక్కులు మరియు హెచ్ఎండీఏ అనుమతులపై అభ్యంతరాలు వ్యక్తం చేయగా, కొందరు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్లు (డబ్ల్యూ పి నెంబర్ . 11920/2020, 11110/2020 & 11897/2020) దాఖలు చేశారు. అయితే గత మూడు సంవత్సరాలుగా సంబంధిత రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ సరైన రికార్డులు సమర్పించకపోవడం వల్ల, ఇటీవల హైకోర్టు ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు సమాచారం.అదేవిధంగా, ఆగస్టు 2020లో అప్పటి బాచుపల్లి ఎమ్మార్వో ఈ భూమి ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ, ఎలాంటి ఎన్వోసీలు లేకుండానే హెచ్ఎండీఏ అనుమతి (నంబర్. 00024/ఎల్ ఓ/పి ఎల్ ఓ/హెచ్ఎండిఏ/2018) తీసుకున్నారని పేర్కొని, భూమిని నిషేధిత జాబితాలో చేర్చాలని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి లేఖ రాశారు.ప్రస్తుతం ఈ విలువైన ప్రభుత్వ భూమిపై నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశముండడంతో, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తక్షణమే

13 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాలని పూర్తి ఆధారాలతో హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని భూమి ప్రైవేట్ వ్యక్తుల అధీనంలోకి వెళ్లకుండా అడ్డుకోవాలని కాపాడిన స్థలాన్ని ప్రజా ప్రయోజనం కోసం మినీ స్టేడియం లేదా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించాలి కోరారు.. ఈ ప్రభుత్వ భూమి ప్రవేట్ వ్యక్తులకి చేరే విధంగా అధికార పార్టీ నేతలు చక్రం తిప్పడం బాధాకరమని, అంతేకాకుండా కోర్టు తీర్పు వెలబడగానే ప్రగతి నగర్ కు చెందిన ఒక బడ పటేల్ ఈ స్థలం కొంటానని వెళ్లడం చూస్తే ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోయిందని, ప్రభుత్వం, హైడ్రా అధికారులు, రెవెన్యూ అధికారులు దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, పండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## అనుమతులు లేని నిర్మాణాలను సీజ్ చేసిన పట్టణ ప్రణాళిక సిబ్బంది

### అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదన్న ఏసిపి ప్రసిద




నిజాంపేట సర్కిల్ 58 పరిధిలోని బాచుపల్లి బైరుని చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్ పరిధిలోకి వచ్చే ప్లాట్ నెం. 46, సర్వేనెంబర్ నెం. 61 & 62 వద్ద అనుమతులు లేకుండా సెల్లార్ తవ్వి నిర్మాణాలు చేపడుతున్నాడంతో స్థానిక ప్రజలు ఫిర్యాదులు చేయడంతో నిజాంపేట సర్కిల్ పట్టణ ప్రణాళిక అధికారిని ప్రసిద ఆధ్వర్యంలో నిర్మాణాన్ని సీజ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి బైరన్ చెరువు ఎఫ్టీఎల్లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులు అందడంతో వాటిని పరిశీలించి ఇది అక్రమ నిర్మాణమని తెలియడంతో మంగళవారం నాడు అట్టి నిర్మాణాన్ని సీజ్ చేశామని తెలిపారు. ఎటువంటి అక్రమ నిర్మాణాలు జరిగిన ఉపేక్షించేది లేదని తప్పనిసరిగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేను బాధ్యతలు తీసుకున్నప్పటినుండి అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే వాటిని సీజ్ చేస్తున్నామని తెలిపారు. అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేయడంతో స్థానిక ప్రజలు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇంచార్జ్ ఆఫీసర్ ప్రతాప్ సింగ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు




)దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) కళానికేతన్ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, తాండవనృత్యకరి, గజవదన, దేవిస్తుతి తదితర గీతాలకు శరణ్య, ఆరాధ్య, వైష్ణవి, హైందవి, పూర్వజ, మనస్వి, శ్రీవర్తిక తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# అంగన్వాడి కార్మికుల గతంలో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేస్తూ డిమాండ్




(గ్రామ దండోరా న్యూస్ )అంగన్వాడి కార్మికుల గతంలో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేస్తూ డిమాండ్

అంగన్వాడీ కార్మికుల కు గతంలో గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా రెండవ రోజు సున్నిపెంటలోని స్టోర్స్ సెంటర్ నందు రిలే నిరాహార దీక్షల సందర్భంగా ఆ సంఘం అధ్యక్షురాలు కాశమ్మ ట్రెజరర్ వరలక్ష్మి మరియు ఏఐటియుసి నాయకులు ఓబులయ్య అన్వర్ భాష మల్లికార్జున తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మరియు గ్రాడ్యుటి చట్టం వీరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా నానా రకాల యాప్ల తీసుకొచ్చి పని భారం పెరిగినప్పటికీ పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని అన్నారు మరియు అంగన్వాడీ కార్మికులకు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు ఈ నిరార్ దీక్షలు ఫిబ్రవరి 23 నుండి 27 వరక సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని అలాగే మార్చి 2 నచలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టడానికి వెనకాడబోమని హెచ్చరించారు ఈ

నిరాహార దీక్షలో ఈరోజు శివకుమారి జయమ్మతోపాటు 15 మంది పాల్గొన్నారుజెక్కు

అంగన్వాడీ కార్మికుల కు గతంలో గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా రెండవ రోజు సున్నిపెంటలోని స్టోర్స్ సెంటర్ నందు రిలే నిరాహార దీక్షల సందర్భంగా ఆ సంఘం అధ్యక్షురాలు కాశమ్మ ట్రెజరర్ వరలక్ష్మి మరియు ఏఐటియుసి నాయకులు ఓబులయ్య అన్వర్ భాష మల్లికార్జున తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మరియు గ్రాడ్యుటి చట్టం వీరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా నానా రకాల యాప్ల తీసుకొచ్చి పని భారం పెరిగినప్పటికీ పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని అన్నారు మరియు అంగన్వాడీ కార్మికులకు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు ఈ నిరార్ దీక్షలు ఫిబ్రవరి 23 నుండి 27 వరకు కొనసాగుతాయని అప్పటికి ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని అలాగే మార్చి 2 నచలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టడానికి వెనకాడబోమని హెచ్చరించారు ఈ నిరాహార దీక్షలో ఈరో×జజు శివకుమారి జయమ్మతోపాటు 15 మంది పాల్గొన్నారు

## నిందితులను అరెస్టు చేయకుంటే ఆందోళన ఉధృతం

### - అంబేద్కర్ విగ్రహం ధ్వంసం పై రోడ్డెక్కిన ప్రజా సంఘాలు



### - మోమిన్ పేట్ లో భారీ ర్యాలీ, మానవహారం

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. మోమిన్ పేట్ మండలం, అమ్రాది కలాన్ గ్రామంలో గత శనివారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహంపై కొందరు దుండగులు దాడి చేసి ధ్వంసం చేసిన ఘటన విధితమే. మూడు రోజులు గడుస్తున్నా ఇంకా నిందితులను గుర్తించడంలో పోలీసులు వహిస్తున్న నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర నాయకులు నడిమిదొడ్డి శ్రీనివాస్, బుద్ధ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు బేగరి నర్సింలు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం అంటే రాజ్యాంగం పైన దాడి చేయడమే అవుతుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలపై గౌరవం లేని వ్యక్తులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తమైన అంబేద్కర్ భావజాలాన్ని ఇలాంటి చిల్లర చేష్టల ద్వారా నిలువరించలేరని స్పష్టం చేశారు. ఈ దేశంలో నూటికి 85 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అగ్రకుల మహిళలకు అంబేద్కర్ నిలువెత్తు జీవితం అన్నారు. ఈ వర్గాల సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన అంబేద్కర్ విగ్రహాన్ని చూసి మనువాదులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ ఆలోచనను ఆపడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై వారి జీవితాలను నిలబెడుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం సమిష్టి ఉద్యమాలు చేస్తారని తెలిపారు. సమ సమాజం వల్లనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్న అంబేద్కర్ భావజాలాన్ని సహించలేని ఉన్మాద శక్తులు ఈ సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. కానీ భారతదేశ బహుజనుల ముందు ఇవి ఏమాత్రం సాగవని హెచ్చరించారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ఈ విషయంలో నిందితులను గుర్తించకపోవడం పోలీసుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి 24 గంటలలో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీనిని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాది కలాన్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎవాన్, ఆనందం, అమోస్, మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ సీఈఓగా నిధి ఛిబ్బర్‌కు అదనపు బాధ్యతలు

**ప్రస్తుత సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం పదవీకాలం పూర్తికావడంతో నియామకం**

**ప్రస్తుతం నీతి ఆయోగ్ డీఎంఈఓ డైరెక్టర్ జనరల్‌గా ఛిబ్బర్**

**నిధి ఛత్తీస్‌గఢ్ కేడర్‌కు చెందిన 1994 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి**

కేంద్ర ప్రభుత్వ విధాన రూపకల్పనలో కీలకమైన నీతి ఆయోగ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ)గా సీనియర్ ఐఏఎస్ అధికారిణి నిధి ఛిబ్బర్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుత సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం మూడేళ్ల పదవీకాలం మంగళవారంతో ముగియడంతో ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.ప్రస్తుతం నీతి ఆయోగ్ పరిధిలోని డెవలప్‌మెంట్ మానిటరింగ్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫీస్ (డీఎంఈఓ) డైరెక్టర్ జనరల్‌గా నిధి ఛిబ్బర్ పనిచేస్తున్నారు. ఈ హోదాలో కొనసాగుతూనే ఆమె సీఈఓగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఛత్తీస్‌గఢ్ కేడర్‌కు చెందిన 1994 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి అయిన ఆమె, గతంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఛైర్‌పర్సన్‌గా పనిచేసి కీలక సంస్కరణలు చేపట్టారు.పదవీ విరమణ చేసిన బీవీఆర్ సుబ్రహ్మణ్యం, 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్య సాధన కోసం రాష్ట్రస్థాయి పాలన, డిజిటల్ పరివర్తనపై దృష్టి సారించారు. 1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన గతంలో ప్రధానమంత్రి కార్యాలయం, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ప్రపంచ బ్యాంకులో పనిచేశారు. అలాగే, జమ్మూకశ్మీర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కూడా సేవలందించారు.

# పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో నూతన ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో నూతనంగా గెలుపొందిన ప్రజా ప్రతినిధులకు పెద్దపల్లిలోని వైట్ హౌస్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్న,అడిషన్ పబ్లిక్ ప్రసుక్యూటర్ ఐమా మూర్తి , రామగుండం కార్పొరేషన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ, మల్లేష్,, టిపిసిసి నాయకులు పెర్క శ్యామ్ శాలువాతో సత్కరించి అభినందించారు.అలాగే పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు మరియు వివిధ గ్రామాల సర్పంచ్‌లను కూడ ప్రత్యేకంగా సన్మానించి, ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, పారదర్శక పాలన మరియు ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



బొల్లి స్వామి,గాండ్ల మోహన్ ,గంట రమణ రెడ్డి,కుంభం ప్రశాంత్ రెడ్డి,మల్యాల తిరుపతి,ఆషాడం సారయ్య,కాలువ కుమార్ గార్లు మరియు ,×చీఖజ నాయకులు భూమల్ల చంద్రన్న,బత్తుల శంకర్,చిప్పకుర్తి శంకర్ దయాళ్ శర్మ,మేకల సతీష్, మార్కండేయ, అదేవిధంగా ప్రజా కవి భాస్కర్, కొంకటి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు - కలెక్టర్ బి. సత్యప్రసాద్






జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు డీఆర్ఎస్‌సీ చైర్మన్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలిసి రోడ్డు భద్రత అంశాలపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరును సమీక్షించి, సిగ్నల్స్ మరమ్మత్తులకు సంబంధిత ఏజెన్సీకి నోటీసులు జారీ చేసినట్లు ఆర్&బి అధికారులు తెలిపారు. మంచినీళ్ల బావి సమీపంలో లైట్లు మార్పు, పోల్ మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు.

బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాల లభ్యతపై సమీక్షించి, పార్కింగ్ ప్రాంతంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదేశించారు. సమీప ఆసుపత్రులకు తగినంత అంబులెన్సులు అందుబాటులో ఉండేలా డీఎంహెచ్ఓను సూచించారు.

కొండగట్టు ప్రాంతంలో బీటీ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆక్రమణలను తొలగించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఎన్‌హెచ్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు కారణమవుతున్న ఎత్తైన బెర్మ్‌లు తొలగించాలని ఆదేశించారు.

జిల్లాలోని 8 బ్లాక్ స్పాట్ ప్రాంతాలపై ఆర్&బి శాఖ సమీక్ష జరిపింది. జగిత్యాలఉపెద్దపల్లి రోడ్డులో రెండు ప్రాంతాల్లో పనులు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. రాయపట్నంఉకోదాడ రోడ్డులో రూ.23 లక్షల అంచనాతో సాంకేతిక అనుమతులు పొందినట్లు పేర్కొన్నారు. చైతన్య పాఠశాల సమీపంలో రూ.21.50 లక్షల ప్యాకేజ్ పనులకు అనుమతి లభించిందని తెలిపారు. మెట్పల్లిఉరంగారావుపేట రోడ్డులో రూ.12 లక్షల అంచనాతో ప్రతిపాదనలు సమర్పించినట్లు వెల్లడించారు.

వెల్గటూర్ వంతెనపై విద్యుత్ స్తంభాల మార్పు అనంతరం రోడ్డు భద్రత పనులు చేపడతామని అధికారులు తెలిపారు. గొల్లపల్లి బైపాస్ రోడ్డులో భవాని బార్ సమీపంలో గుంతలు పూడ్చే పనులను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

రోడ్డు పక్కన పెరిగిన పొదలు, చెట్టు కొమ్మలను తొలగించాలని ఇంజినీరింగ్, మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు దారితీసే కట్టింగ్ ప్రాంతాల్లో మొరం లేదా గ్రావెల్‌తో పూడ్చాలని ఆదేశించారు.

ఎన్‌హెచ్-63, ఎన్‌హెచ్-563 రహదారులపై బ్లాక్ స్పాట్లను సమీక్షించారు. ఎన్‌హెచ్-63పై 27 ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. ఎన్‌హెచ్-563లో 15 ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అవసరమైన చోట సైన్ బోర్డులు తక్షణం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

కోరుట్ల పట్టణంలో పాఠశాల జోన్లు, ముఖ్య కూడళ్ల వద్ద రంబుల్ స్ట్రిప్స్ అవసరమని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. మెట్పల్లిలో ఆరపేట వై-జంక్షన్, పాత బస్టాండ్ వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు.

పోలీసు శాఖ గుర్తించిన అదనపు ప్రమాద ప్రాంతాల్లో తక్షణ రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలను తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ తమ శాఖల ద్వారా చేపట్టిన చర్యలపై నివేదికలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. యాదృచ్ఛిక వాహన తనిఖీలు నిర్వహిస్తూ అవసరమైన కేసులను ఆర్టీఓకు పంపించి లైసెన్సు రద్దు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. హెల్మెట్ ధారణపై కఠిన అమలు కొనసాగిస్తూ ట్రాఫిక్ జంక్షన్ల వద్ద విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు.



:శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బీట్ బజార్ జగిత్యాల స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా మరియు ఘనంగా నిర్వహించబడింది. చిన్నారుల విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావించే ఈ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమక్షంలో ఎంతో ఆనందోత్సాహాలతో సాగింది. ప్రిన్సిపాల్ జ్యోతి మేడం మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం గురించి ప్రశంసించారు.గ్రాడ్యుయేషన్ డ్రెస్ ధరించిన చిన్నారులు స్టేజ్‌పైకి రాగా తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకపోయాయి. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు మెమోంటో అందజేసి స్కూల్ కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి గారు మరియు జ్యోతిమేడం గారు సత్కరించారు. కొంతమంది విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగభరిత ప్రసంగాలు చేశారు.ఈ సందర్భంగా చిన్నారుల స్పీచ్ లు, పాటలు, నృత్యాలు, స్కిట్ లు ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నారు. ప్రత్యేకంగా "మొబైల్- సోషల్ మీడియా ఎఫెక్ట్" అనే థీమ్‌పై ప్రదర్శించిన కార్యక్రమం అందరి హృదయాలను తాకింది.కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,"విద్య జీవితం మార్చే శక్తి. ఈ చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని కోరుకుంటున్నాను" అని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమములో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏటీఎంఏ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు






మండలంలోని బుగ్గారం రైతువేధికలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ( ఏటీఎంఏ ) ఆధ్వర్యంలో రైతులకు మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. నానో యూరియా వినియోగించడం వలన తక్కువ పరిమాణంలోనే రైతులకు అవసరమైన నత్రజని అందుతుందని , ఆకులపై పిచికారి చేయడం వలన అధిక దిగుబడులు ఆశించవచ్చని మండల వ్యవసాయ అధికారిని అక్షిత తెలిపారు.ఉద్యాన విస్తరణ అధికారి వంశీ కిచెన్ గార్డెన్ మీద అవగాహన కల్పించారు. మహిళా రైతులకు అనుగుణంగా ఉండేలాగా కూరగాయల పంటలు అధిక నేల లో కాకుండా ఇంటి పరిసరాలలో ఎలా పెంచుకోవాలి, ఉద్యాన శాఖలో ఉన్న వివిధ పథకాల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం వలన లాభాలు మరియు జీవామృతం, గోమయం వంటి సహజ వనరులతో సాగు చేస్తే నేల సారవంతత పెరిగి, దీర్ఘ కాలంలో రైతులకు లాభదాయకం అవుతుందని ఏఈఓ నవీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సీఆర్పీ లు రమ్య, స్వరూప, రైతులు పాల్గొన్నారు.

## పెంబట్లఉరంగపేట పెద్దమ్మ గుడి రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి: దావ వసంత సురేష్



సారంగాపురం మండలం పెంబట్ల గ్రామంలో పెంబట్ల నుండి రంగపేట పెద్దమ్మ గుడి వరకు నిర్మించాల్సిన రోడ్డు పనులు ప్రారంభం కాకపోవడంతో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ రైతులు, గ్రామస్తులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు నాయకుడు కే. చంద్రశేఖర్ రావు హయాంలో 2023లో కోటి 30 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో పార్టీ మారిన ఎమ్మెల్యేకు అసంపూర్ణంగా ఉన్న ఈ రోడ్డు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

ఈ రహదారి మార్గం ద్వారా రైతులు పొలాలకు, స్మశానవాటికకు, ఐకేపీ సెంటర్‌కు వెళ్లాల్సి వస్తుందని, ముఖ్యంగా వర్షాకాలంలో మహిళలు, రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కనీసం ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని రైతులు, గ్రామస్తుల తరఫున డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తేలు రాజు, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, బీఆర్ఎస్ నాయకులు గంగారెడ్డి జగన్, ఎండబెట్ల ప్రసాద్, రంజిత్, సాంబారి గంగాధర్, జలంధర్, బాదినేని వెంకటేష్, బండారి వెంకటేష్, దుబ్బన శంకర్, తోట సురేష్, భాస్కర్ నాయక్, అరవింద్ గౌడ్, వేణు, ప్రేమ్, మల్లయ్యతో పాటు రైతులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణాత్మక డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా పోలీసులు





ర్జీ :#ArriveAlive ఫేజ్ఉIIలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలు మరియు విద్యార్థులకు రక్షణాత్మక డ్రైవింగ్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను ముందుగానే ఊహించి నివారించడం, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. రహదారులపై జాగ్రత్తగా ప్రయాణించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తూ ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు జిల్లా పోలీసులు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# జనజీవన స్రవంతిలోకి "దేవ్ జీ" (తిప్పిరి తిరుపతి) రావడం హర్షణీయం







:1981లో కోరుట్ల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివిన పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన తిపిరి తిరుపతి చదువుకున్న రోజుల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాను అని దేవ్ జీ కళాశాల స్నేహితుడు మంచాల జగన్ అన్నారు.

ఆ సమయంలో తిప్పిరి తిరుపతి రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ తరఫున కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికై చురుకుగా పనిచేశారు.

అదే సమయంలో నేను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తరఫున ఆర్ట్స్ సెక్రటరీగా ఎన్నికయ్యాను.

సిద్ధాంతాలు వేరౌ వేదికలు వేరు కానీ మనసులు దగ్గరగానే ఉండేవి. స్నేహం ఎప్పుడూ దూరం కాలేదు.

తరువాత ఆయన కరీంనగర్ లోని SRR Government Arts Science College లో డిగ్రీలో చేరి, అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కాలక్రమేణా పీపుల్స్ వార్ కేంద్ర కమిటీలో కీలక స్థానానికి ఎదిగారు.

ఇన్ని సంవత్సరాల పోరుబాట తరువాతొ ఇప్పుడు జనజీవన స్రవంతిలోకి తిరిగి రావడం ఒక సానుకూల సంకేతం.

హింస కన్నా సంభాషణ మేలు.

విభేదాల కన్నా విలీనం మేలు.

విడిపోవడం కన్నా కలిసివచ్చే అడుగు మేలు.

సమాజం కోసం పనిచేయాలనే ఉద్దేశం ఏ దారిలోనైనా ఉండొచ్చు. కానీ చివరకు సమాజంతో కలిసే జీవితం అత్యంత విలువైనదని ఈసందర్భంగా తిరుపతి కి శుభాకాంక్షలు తెలుపుతూ ముందున్న జీవితం శాంతి, సేవ, సార్థకతతో నిండాలని జగన్ కోరారు.

# ప్రమాదకరంగా మారిన చల్ గెల్ఉమోరపిల్లి బైపాస్ రోడ్ౌ చెరువు వద్ద నిలిచిపోయిన పనులతో వాహనదారులకు ఇబ్బందులు



జగిత్యాల : చల్ గెల్ఉమోరపిల్లి బైపాస్ రోడ్ చెరువు సమీపంలో దశాబ్ద కాలం క్రితం శంకుస్థాపన జరిగినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తికాకపోవడంతో రహదారి ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా చెరువు వద్ద మత్తడి మరియు రహదారి అసమతుల్యత కారణంగా బైక్‌లు, కార్లు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

రాత్రి వేళల్లో అక్కడ సరైన లైటింగ్ లేకపోవడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల వాహనదారులు మత్తడిని గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం ఇప్పటికే పలుమార్లు చిన్నా-పెద్ద ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.

దశాబ్దం క్రితమే శంకుస్థాపన జరిగినప్పటికీ పనులు నిలిచిపోవడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెరువు వద్ద రహదారిని పూర్తిగా అభివృద్ధి చేయకపోవడం వల్ల ప్రతి రోజు ప్రయాణికులు ప్రాణాలకు తెగించి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేకంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని స్థానికులు చెబుతున్నారు. నీరు చేరడం వల్ల రహదారి మరింత ప్రమాదకరంగా మారి వాహనాలు స్కిడ్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువు వద్ద నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి స్ట్రీట్ లైటింగ్ కల్పించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రహదారి పనులు పూర్తైతే ప్రమాదాలు తగ్గి వాహనదారులకు ఉపశమనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మీ ఇష్టం... చంపుకోండి:

# అడవిపందులను విపత్తుగా ప్రకటించిన నేపాల్

**పంటలు నాశనం చేస్తున్న అడవి పందులపై నేపాల్ సర్కార్ కీలక నిర్ణయం**

**పొలాల్లోకి వస్తే వాటిని తరిమివేయొచ్చు, బంధించొచ్చు లేదా చంపేయొచ్చు**

**రైతులు తీవ్ర పంట నష్టాన్ని ఎదుర్కొంటుండటంతో ఈ ఉత్తర్వులు**

**జాతీయ పార్కులు, అభయారణ్యాల పరిధిలో ఈ నిబంధనలు వర్తించవు**

**ఇటీవలే కోతుల విషయంలోనూ ప్రభుత్వం ఇలాంటి ఉత్తర్వులే జారీ**



నేపాల్ ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో పంటలను తీవ్రంగా నష్టం చేస్తున్న అడవి పందుల విషయంలో రైతులకు పూర్తి స్వేచ్ఛనిచ్చింది. పొలాల్లోకి వచ్చి నష్టం కలిగిస్తే వాటిని తరిమికొట్టడం, బంధించడం లేదా చంపేయడానికి కూడా అనుమతి ఇస్తూ అధికారిక గెజిట్‌లో నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఏడాది పాటు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది.సుమారు రెండు వారాల క్రితం కోతుల విషయంలోనూ ఇలాంటి ప్రకటనే చేసిన నేపాల్ ప్రభుత్వం, ఇప్పుడు అడవి పందులను కూడా 'వ్యవసాయానికి నష్టం కలిగించే జంతువుల' జాబితాలో చేర్చింది. వన్యప్రాణుల వల్ల రైతులు భారీగా పంట నష్టపోతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ తెలిపింది. సాగు భూములు తగ్గిపోవడం, అటవీ ప్రాంతం విస్తరించడంతో వన్యప్రాణులకు, మానవులకు మధ్య ఘర్షణ పెరుగుతోంది. దీనివల్ల చాలాచోట్ల పొలాలు బీడుగా మారుతున్నాయి, ఉత్పత్తి పడిపోతోంది. కొన్నిసార్లు ఈ జంతువులు మనుషులపై దాడి చేసి ప్రాణాలు తీసిన సందర్భాలూ ఉన్నాయి.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, రైతులు ఒక్కరుగా గానీ, అందరూ కలిసి గానీ పంటలకు నష్టం చేసే అడవి పందులను తరిమికొట్టవచ్చు లేదా బంధించవచ్చు. ఒకవేళ బంధిస్తే, దగ్గర్లోని అటవీ శాఖ కార్యాలయానికి అప్పగించి, స్థానిక వార్డు కార్యాలయానికి సమాచారం ఇవ్వాలి. ఒకవేళ వాటిని తరిమే క్రమంలో అడవి పంది చనిపోతే, స్థానిక ప్రభుత్వ ప్రతినిధి, ఐదుగురు స్థానిక సాక్షుల సమక్షంలో దాన్ని ఖననం చేయాలి. ఈ విషయాన్ని కూడా అధికారులకు తెలియజేయాలి.

అయితే, ఈ నిబంధనలు జాతీయ పార్కులు, వన్యప్రాణుల అభయారణ్యాలు, రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో వర్తించవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రైవేట్ వ్యవసాయ భూములు, పంట కల్లాలు, పెరటి తోటల్లోకి వచ్చే అడవి పందులకు మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయి.

# సంత్ రవిదాస్ క్యాలెండర్లను పట్టణ సిఐ కర్ణాకర్ కు అందజేసిన సామాజిక సమరసత వేదిక నాయకులు




సంత్ రవిదాస్ 660 వ జయంతి సందర్భంగా సామాజిక సమరసత వేదిక జగిత్యాల జిల్లా శాఖ అద్వర్యంలో మంగళవారం సంత్ రవిదాస్ క్యాలెండర్లను పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా సంచార జాతుల నాయకులకు ప్రముఖులకు ఈ క్యాలెండర్లను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో జగిత్యాల నూతన కౌన్సిలర్ అరవ లక్ష్మి, ాాజూ రాజు దంపతులు, సామాజిక సమరసతవేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ ఉపాధ్యక్షులు సూర్యనారాయణ పట్టణ అధ్యక్ష కార్య దర్శులు బొంధుకురి శ్రీనివాస్, ఇల్లందుల పురుషోత్తము, నరేందర్, అక్కినపెల్లి కాశీనాథం పాల్గొన్నారు

# డిప్యూటీ సీఈఓగా చి. మధన్ మోహన్ పదోన్నతి



డీఆర్డీఓ (ఐ=ఋూ)లో ఇన్‌చార్జ్ డీపీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న చి. మధన్ మోహన్ గారు డిప్యూటీ సీఈఓగా పదోన్నతి పొందారు. ఆయనకు పదోన్నతి లభించడం పట్ల సహచరులు, అధికారులు అభినందనలు తెలిపారు.

తన సేవా కాలంలో వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేసిన మధన్ మోహన్ గారికి ఈ పదోన్నతి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సంస్థ పురోగతికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు గుడ్ టచ్ -బ్యాడ్ టచ్, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం



మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో జిల్లా ాానుఖ మరియు షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గుడ్ టచ్ ఉ బ్యాడ్ టచ్ గురించి వివరంగా తెలియజేసి, తమపై జరిగే అనుచిత ప్రవర్తనలను గుర్తించి వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అదే విధంగా ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూ, రోడ్లపై ప్రయాణించే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. పాక్సో (ూాజూూ) చట్టం గురించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించి, పిల్లల రక్షణకు ఉన్న చట్టపరమైన హక్కులను తెలియజేశారు.

కార్యక్రమంలో హ్యూమన్ ట్రాఫికింగ్ ప్రమాదాలు, సైబర్ మోసాల నుండి రక్షణ పొందే మార్గాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పించారు. ఆధునిక చట్టాలు మరియు భద్రతా అంశాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతా చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో అకాల వర్షం... నగరానికి ఆరెంజ్ అలర్ట్

హైదరాబాద్ నగరంలో మంగళవారం అకాల వర్షం ముంచెత్తింది. గత రెండు రోజులుగా ఉక్కపోతతో అల్లాడిన నగరవాసులకు ఈ వర్షం ఉపశమనం కలిగించినప్పటికీ, పలుచోట్ల జనజీవనానికి అంతరాయం కలిగించింది. ముఖ్యంగా మియాపూర్, చందానగర్, కొండాపూర్, మదీనాగూడ, లింగంపల్లి వంటి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. గంగారం నుంచి మియాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై వర్షపు నీరు చేరడంతో వాహనాలు నిలిచిపోయి తీవ్రమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.మరోవైపు, నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని, గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద, పాత భవనాల వద్ద నిలబడవద్దని సూచించింది.ఈ అకాల వర్షాలు రైతులపై మిశ్రమ ప్రభావం చూపుతున్నాయి. కొన్ని ఆరుతడి పంటలకు ఈ వానలు మేలు చేస్తుండగా, ఈదురుగాలులు, వడగళ్ల కారణంగా చేతికొచ్చిన వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీ చేసింది.

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!



విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.

**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఝ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.

**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

# వానాకాలంలో పశువుల్లో తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే ఆవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

## వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు

# రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణంగా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింద్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.

అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉన్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టుకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!

ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%కా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు



ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్దతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్వయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,60,750.00 | ₹1,62,750.00 |
| ముంబయి | ₹1,59,785.00 | ₹1,58,785.00 |
| న్యూఢిల్లీ | ₹1,59,895.00 | ₹1,58,895.00 |



# వ్యాపారం

## రిస్క్ తక్కువ, ఆదాయం ఎక్కువ..
## పోస్టాఫీస్ నుంచి ఆకర్షణీయమైన పథకం..






డబ్బులు సంపాదించే ప్రతీ ఒక్కరూ ఎంతో కొంత మొత్తాన్ని ఆదా చేసుకోవాలనే ఆలోచనతో ఉంటారు. వారి వారి ఆదాయాలకు అనుగుణంగా ఎంతో కొంత మొత్తాన్ని సేవింగ్ చేస్తుంటారు. ఇందుకోసం రకరకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి వాటిలో పోస్టాఫీస్ అందిస్తోన్న ఆకర్షణీయమైన పథకాల్లో పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ స్కీమ్ పథకం ఒకటి. ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..ప్రముఖ కేంద్ర ప్రభుత్వ సంస్థ పోస్టాఫీస్ ఎప్పటికప్పుడు కొంగొత్త పథకాలతో వినియోగదారులను ఆకర్షిస్తోన్న విషయం తెలిసిందే. పోస్టాఫీస్‌లో పెట్టుబడి పెడితే రిస్క్ తక్కువ, పక్కా ఆదాయం ఉంటుంది. తక్కువ సమయంలో ఎక్కువ రాబడి పొందవచ్చు. ఎలాంటి రిస్క్ లేకుండా మంచి ఆదాయం పొందే వాటిలో బెస్ట్ పథకాలు అందించడంలో పోస్టాఫీస్ స్కీమ్స్ ముందు వరుసలో ఉంటాయి.ప్రముఖ కేంద్ర ప్రభుత్వ సంస్థ పోస్టాఫీస్ ఎప్పటికప్పుడు కొంగొత్త పథకాలతో వినియోగదారులను ఆకర్షిస్తోన్న విషయం తెలిసిందే. పోస్టాఫీస్‌లో పెట్టుబడి పెడితే రిస్క్ తక్కువ, పక్కా ఆదాయం ఉంటుంది. తక్కువ సమయంలో ఎక్కువ రాబడి పొందవచ్చు. ఎలాంటి రిస్క్ లేకుండా మంచి ఆదాయం పొందే వాటిలో బెస్ట్ పథకాలు అందించడంలో పోస్టాఫీస్ స్కీమ్స్ ముందు వరుసలో ఉంటాయి.పోస్టాఫీస్ అందిస్తోన్న ఇలాంటి ఉత్తమ పథకాల్లో ఒకదాని గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పోస్టాఫీస్ అందిస్తోన్న పథకం పేరు పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ స్కీమ్. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి రాబడి పొందొచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఎలాంటి రిస్క్ లేకుండా లక్షల్లో ఆదాయం పొందొచ్చు. ఇంతకీ పోస్టాఫీస్ అందిస్తోన్న టైమ్ డిపాజిట్ పథకం ఏంటి..? దీనివల్ల కలిగే ప్రయోజనాలు ఏంటంటే.

పోస్టాఫీస్ అందిస్తోన్న ఇలాంటి ఉత్తమ పథకాల్లో ఒకదాని గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పోస్టాఫీస్ అందిస్తోన్న పథకం పేరు పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ స్కీమ్. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి రాబడి పొందొచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఎలాంటి రిస్క్ లేకుండా లక్షల్లో ఆదాయం పొందొచ్చు. ఇంతకీ పోస్టాఫీస్ అందిస్తోన్న టైమ్ డిపాజిట్ పథకం ఏంటి..? 2 / పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ స్కీమ్ పథకంలో పెట్టుబడి పెడితే 7.5 శాతం వడ్డీ రేటును పొందుతారు.


## వేడి వేడి వేసవిలో చల్ల చల్లని బిజినెస్ ఐడియా..
## ఫ్రూట్ జ్యూస్ స్టాల్ ఏర్పాటు నమ్మలేని లాభాలు



వేడి వేడి వేసవిలో చల్లని జ్యూస్ సెంటర్ ప్రారంభిస్తే మంచి లాభాలు ఉంటాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. సరైన ప్రణాళికతో జ్యూస్ సెంటర్ ప్రారంభిస్తే ఈ రానున్న వేసవిలో లాభదాయకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో జ్యూస్ సెంటర్ భారతదేశంలో ప్రారంభించే ముందు కొన్నిజాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.భారతదేశంలో ఎండలు ఇప్పుడిప్పుడే పెరుగుతున్నాయి. ఈ ఎండలో తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్తే ప్రతి ఒక్కరూ చల్లటి జ్యూస్ కోసం చూస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఈ వేడి వేడి వేసవిలో చల్లని జ్యూస్ సెంటర్ ప్రారంభిస్తే మంచి లాభాలు ఉంటాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. సరైన ప్రణాళికతో జ్యూస్ సెంటర్ ప్రారంభిస్తే ఈ రానున్న వేసవిలో లాభదాయకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో జ్యూస్ సెంటర్ భారతదేశంలో ప్రారంభించే ముందు కొన్నిజాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి జ్యూస్ సెంటర్ ప్రారంభించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం. భారతదేశంలో జ్యూస్ వ్యాపారాన్ని ప్రారంభించాలంటే ముందుగా వ్యాపారిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇది ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో చేయవచ్చు. అయితే ప్రతిదీ సరిగ్గా జరిగిందని నిర్ధారించుకోవడానికి ముందుగా ప్రొఫెషనల్ చార్టర్ అకౌంటెంట్ లేదా కంపెనీ సెక్రటరీని సంప్రదించడం ఉత్తమం.మీ కంపెనీని నమోదు చేసిన తర్వాత మీరు చట్టబద్ధంగా పనిచేయడానికి స్థానిక అధికారుల నుంచి లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. మీకు అవసరమైన లైసెన్స్ రకం మీరు విక్రయించాలనుకుంటున్న ఉత్పత్తుల రకం, అలాగే మీ వ్యాపారానికి సంబంధించిన పరిమాణం, స్థానంపై ఆధారపడి లైసెన్స్ ఫీజు ఉంటుంది.జ్యూస్ సెంటర్‌ను ప్రారంభించడానికి జ్యూసర్, సీసాలు, లేబుల్‌లు వంటి కొన్ని ప్రాథమిక సామాగ్రిని కొనుగోలు చేయాలి . మీరు ఈ వస్తువులను పూర్తిగా కొనుగోలు చేయవచ్చు లేదా వాటిని సరఫరాదారు నుండి లీజుకు తీసుకోవచ్చు. మీరు మీ పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంటే కొనుగోలు చేయడానికి ముందు ధరలు, నాణ్యతను సరిపోల్చడం ముఖ్యం.స్థానంమీరు మీ సామగ్రిని సమకూర్చుకున్నాక మీరు మీ వ్యాపారం కోసం మంచి స్థానాన్ని కనుగొనాల్సి ఉంటుంది. ముఖ్యంగా కస్టమర్‌లు సులభంగా యాక్సెస్ చేయగల స్థానాన్ని ఎంచుకోవడం ఎల్లప్పుడూ ఉత్తమం. మీరు స్థానాన్ని ఎంచుకున్న తర్వాత, మీ వ్యాపారాన్ని సెటప్ చేయడం తదుపరి దశ. ఇది స్థలాన్ని లీజుకు ఇవ్వడం ద్వారా లేదా ఆస్తిని పూర్తిగా కొనుగోలు చేయడం ద్వారా చేయవచ్చు. మీరు స్థలాన్ని లీజుకు తీసుకోవాలనుకుంటే ఏదైనా సంతకం చేసే ముందు లీజు నిబంధనలను జాగ్రత్తగా చర్చించడం చాలా ముఖ్యం.మీ వ్యాపారాన్ని నిర్వహించడంలో మీకు సహాయపడటానికి కొంతమంది సిబ్బందిని నియమించుకోవాలి. వార్తాపత్రికలో లేదా ఆన్‌లైన్‌లో ప్రకటన ఇస్తే ఆసక్తి ఉన్న వారు మిమ్మల్ని సంప్రదిస్తారు. మీరు కొంతమంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకని వారికి సరైన శిక్షణ ఇవ్వడం ముఖ్యం, తద్వారా వారు మంచి కస్టమర్ సేవను అందించగలరు.మీరు స్థానాన్ని పొందిన తర్వాత మీ వ్యాపారాన్ని మార్కెటింగ్ చేయడం ప్రారంభించడం తదుపరి దశ. ప్రింట్ మీడియా, ఆన్‌లైన్ డైరెక్టరీలు, నోటి మాట వంటి వివిధ పద్ధతుల ద్వారా దీన్ని చేయవచ్చు. భారతదేశంలో జ్యూస్ వ్యాపారాన్ని ప్రారంభించేటప్పుడు గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయాల్లో ఒకటి మీ కస్టమర్ బేస్‌ను ఎల్లప్పుడూ దృష్టిలో ఉంచుకోవాలి. అదనంగా మీరు మీ ధరలు పోటీగా ఉన్నాయని కూడా నిర్ధారించుకోవాలి.

# క్రీడలు

## సెంచరీతో హ్యారీ బ్రూక్ వీరవిహారం..
## పాకిస్థాన్‌పై ఇంగ్లండ్ ఘనవిజయం!



వరల్డ్ కప్ 2026 సూపర్-8 పోరులో ఇంగ్లండ్ అద్భుత విజయాన్ని అందుకుంది. పల్లెకెలె వేదికగా జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఓడించి ఇంగ్లండ్ సెమీఫైనల్ బెర్త్‌ను దాదాపు ఖాయం చేసుకుంది. పాకిస్థాన్ నిర్దేశించిన 165 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ వీరోచిత ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు.

: టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8 పోరులో ఇంగ్లండ్ సంచలన విజయం నమోదు చేసింది. పల్లెకెలె వేదికగా జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఓడించి ఇంగ్లండ్ సెమీఫైనల్‌లోకి ఘనంగా ప్రవేశించింది. పాక్ నిర్దేశించిన 165 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ తన వీరోచిత సెంచరీతో కంప్లీట్ చేశాడు. ఒకానొక దశలో పాక్ పేసర్ షాహీన్ అఫ్రిదీ ధాటికి ఇంగ్లండ్ వరుస వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడినా, బ్రూక్ ఒంటరి పోరాటం చేసి జట్టును గెలిపించాడు. ఇంగ్లండ్ కేవలం 19.1 ఓవర్లలోనే 166 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది.

ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ (45 బంతుల్లో 63) అర్ధశతకంతో జట్టుకు మంచి పునాది వేశాడు. బాబర్ ఆజం (25), ఫఖర్ జమాన్ (25) ఫర్వాలేదనిపించినా, మిగిలిన బ్యాటర్లు విఫలమవడంతో పాక్ భారీ స్కోరు సాధించలేకపోయింది. ఇంగ్లండ్ బౌలర్లలో లియామ్ డాసన్ మూడు వికెట్లు తీయగా, జోఫ్రా ఆర్చర్, జేమీ ఓవర్టన్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ ఆరంభం అత్యంత దారుణంగా ఉంది. షాహీన్ అఫ్రిదీ తన పదునైన బంతులతో ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (0), జోస్ బట్లర్ (2)లను వెనువెంటనే పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత జాకబ్ బెథెల్ (8), టామ్ బాంటన్ (2) కూడా త్వరగానే అవుట్ అవ్వడంతో ఇంగ్లండ్ 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ సమయంలో కెప్టెన్ హ్యారీ బ్రూక్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 51 బంతుల్లోనే 10 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 100 పరుగులు పూర్తి చేసి జట్టును సెమీస్ చేర్చాడు. 17వ ఓవర్లో బ్రూక్ అవుట్ అయినా, విల్ జాక్స్ (28) మిగిలిన పని పూర్తి చేశాడు.

## టీమిండియా కొంపముంచిన ఆ ముగ్గురు..
## వరల్డ్ కప్ నుంచి భారత్ అవుట్?



టీ20 వరల్డ్ కప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన టీమిండియా ఇప్పుడు ఇంటిదారి పట్టే పరిస్థితిలో ఉంది. పాయింట్ల పట్టికను చూస్తే, భారత్ ఉన్న గ్రూప్ నుంచి వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లు సెమీఫైనల్‌కు దూసుకెళ్లడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.


౨20 ఔశీతీశ్రీ‌ఏ జబజూ 2026 : టీ20 వరల్డ్ కప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన టీమిండియా ఇప్పుడు ఇంటిదారి పట్టే పరిస్థితిలో ఉంది. పాయింట్ల పట్టికను చూస్తే, భారత్ ఉన్న గ్రూప్ నుంచి వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లు సెమీఫైనల్‌కు దూసుకెళ్లడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అసలు వరల్డ్ ఛాంపియన్ అని పిలుచుకునే మన జట్టుకు ఈ దుస్థితి ఎందుకు వచ్చింది? ఎవరు దీనికి బాధ్యులు? ప్రధానంగా ముగ్గురు ఆటగాళ్ల పేలవ ప్రదర్శనే భారత జట్టును ఈ క్లిష్ట స్థితిలోకి నెట్టిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ ముగ్గురు విలన్లు ఎవరో చూద్దాం.

మొదటి పేరు అభిషేక్ శర్మ. భారత జట్టుకు బలమైన ఆరంభాన్ని ఇవ్వాల్సిన బాధ్యత కలిగిన ఈ ఓపెనర్, ఈ వరల్డ్ కప్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఆయన చేసిన పరుగులు కేవలం 15 మాత్రమే. ఇందులో వరుసగా మూడు సార్లు డకౌట్ (సున్నాకే అవుట్) అయ్యి హాట్రిక్ నమోదు చేయడం గమనార్హం. ఓపెనర్ సరైన పునాది వేయకపోవడంతో మిగిలిన బ్యాటర్లు ఒత్తిడికి లోనయ్యారు. జట్టు స్కోరును కనీసం ముందుకు తీసుకెళ్లలేక అభిషేక్ చతికిలపడటం టీమ్ ఇండియా కొంపముంచింది.

రెండో ఆటగాడు తిలక్ వర్మ. 2025 ఆసియా కప్ ఫైనల్లో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో భారత్‌ను గెలిపించిన హీరో, ఇప్పుడు జీరోగా మారాడు. ఈ వరల్డ్ కప్‌లో ఐదు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 107 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రైక్ రేట్ 119 మాత్రమే ఉండటం, కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయకపోవడం తిలక్ వైఫల్యానికి నిదర్శనం. సగటు కేవలం 21.40 వద్దే ఆగిపోయింది. అభిషేక్ విఫలమైనప్పుడు మిడిల్ ఆర్డర్‌లో తిలక్ ఆదుకుంటాడని మేనేజ్మెంట్ ఆశించినా, ఆయన ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయాడు.

ఇక మూడో వ్యక్తి వాషింగ్టన్ సుందర్. గాయం నుంచి కోలుకున్న తర్వాత నేరుగా సూపర్-8 వంటి కీలక మ్యాచ్‌లో సుందర్‌కు అవకాశం ఇచ్చారు. వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌ను కాదని మరీ సుందర్‌ను తీసుకున్న మేనేజ్మెంట్ నమ్మకాన్ని ఆయన వమ్ము చేశాడు. ఐదో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. ఇక బౌలింగ్‌లోనైనా మ్యాజిక్ చేస్తాడనుకుంటే ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఇలా కీలక ఆటగాళ్లు చేతులెత్తేయడంతో టీమిండియా సెమీస్ రేసులో వెనుకబడిపోయింది.

# సోనమ్ గోల్డ్ స్కర్ట్ సూట్ స్టన్నింగ్




సోనమ్ గోల్డ్ స్కర్ట్ సూట్ స్టన్నింగ్ అయినా సోషల్ మీడియాల్లో నిరంతరం తనదైన ఫ్యాషన్ సెన్స్ తో హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. సోనమ్ కపూర్ పరిచయం అవసరం లేదు. ధనుష్ సరసన లాంటి జాతీయ అవార్డ్ చిత్రంలో నటించిన సోనమ్ పలు సినిమాల్లో అవార్డ్ విన్నింగ్ ప్రదర్శనలతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. ఇటీవల సోనమ్ సినిమాలను తగ్గించి తన బిజినెస్‌మేన్ హబ్బీతో కలిసి విదేశాల్లో నివసిస్తోంది. అయినా సోషల్ మీడియాల్లో నిరంతరం తనదైన ఫ్యాషన్ సెన్స్ తో హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. తాజాగా సోనమ్ గోల్డ్ కలర్ స్కర్ట్ సూట్‌లో మెరిసిపోయింది. ఈవెంట్లో మెరిసే కోచర్ స్కర్ట్ సూట్‌లో కనిపించగా.. ఇది తమరా రాల్ఫ్ 2024 కలెక్షన్ నుండి ఎంపిక చేసుకున్న డిజైనర్ లుక్. దీనికి గొలుసు అలంకరణ.. మోకాళ్ల వరకు ఉన్న దుస్తులకు గోల్డ్ షేడ్స్‌లో ఉన్నాయి. తన అలంకరణకు తగ్గట్టుగా బంగారు నగలతోను అలంకరించుకుంది. చంకీ చైన్ స్టేట్‌మెంట్ గోల్డ్ నెక్లెస్ పెద్ద స్టడ్ చెవిపోగులతో సోనమ్ ఒద్దికగా కనిపించింది. జాతీయ అవార్డు వచ్చాక గర్వం తలకెక్కింది: సీనియర్ హీరో ఈ లుక్ ని డిజైన్ చేసినది ఇంతకీ ఎవరు? అంటే.. మరెవరో కాదు.. ప్రముఖ నిర్మాత, సోనమ్ సోదరి రియా కపూర్ ఈ లుక్ ని డిజైన్ చేసింది. ప్రస్తుతం ఇది అంతర్జాలంలో వైరల్ గా మారింది. సోనమ్ లుక్ కి రియాక్షన్స్ ఒక రేంజులో ఉన్నాయి. ఈ లుక్ అద్భుతంగా ఉందంటూ నటి భూమి పెడ్నేకర్ వ్యాఖ్యానించారు. సోనమ్ భర్త, వ్యాపారవేత్త ఆనంద్ అహూజా %-%వైల్డ్%-% అని రాశారు. సోనమ్ లుక్‌పైనా, రియా పోస్ట్‌పైనా ఒక అభిమాని వ్యాఖ్యానించాడు. ఫ్యాషన్ ఐకాన్.. ఫ్యాషన్ క్వీన్ అని కొందరు వ్యాఖ్యానించారు. స్కర్ట్ సూట్ లాయలిస్ట్‌లుగా మారుతున్న అనేక మంది ప్రముఖుల్లో సోనమ్ ఒకరు .. బ్లేజర్ ం స్కర్ట్స్ కాంబినేషన్ తో సోనమ్ ప్రత్యేకతను ఆపాదిస్తోందని పలువురు ప్రశంసించారు.

# హీరోయిన్ డెడికేషన్ కు హ్యాట్సాఫ్..!




హీరోయిన్ డెడికేషన్ కు హ్యాట్సాఫ్..! ఐతే సినిమాకు తాము పెట్టాల్సిన ఎఫర్ట్స్, పడాల్సిన కష్టం పడ్డాక ఒకవేళ అది వర్క్ అవుట్ కాకపోయినా సరే అందులో నటించిన హీరోలైనా, హీరోయిన్స్ అయినా పెద్దగా ఫీల్ అవ్వరు. కెరీర్ లో సక్సెస్ లేకపోతే కొంతమందికి అవకాశం వచ్చినా ఏదో వచ్చిందిలే చేసేద్దాం లే అన్నట్టుగా ఉంటుంది. ముఖ్యంగా అసలేమాత్రం ఫాం లో లేని భామలు కొన్ని ఛాన్స్ లు వచ్చినా అంతగా ఆసక్తి పెట్టలేరు. కానీ తెలుగు అమ్మాయి రీతు వర్మ వాళ్లకి భిన్నంగా ఛాన్స్ వచ్చింది అంటే చాలు దాని కోసం ప్రాణం పెట్టేస్తుంది. హిట్లు ఫ్లాపులు అనేవి కొన్నిసార్లు లక్ ని బట్టి తగులుతాయి. ఐతే సినిమాకు తాము పెట్టాల్సిన ఎఫర్ట్స్, పడాల్సిన కష్టం పడ్డాక ఒకవేళ అది వర్క్ అవుట్ కాకపోయినా సరే అందులో నటించిన హీరోలైనా, హీరోయిన్స్ అయినా పెద్దగా ఫీల్ అవ్వరు. %ూశ్రీంశీ =ఝుం% - జాతీయ అవార్డు వచ్చాక గర్వం తలకెక్కింది: సీనియర్ హీరో అలాంటి కేటగిరిలోకే వస్తుంది రీతు వర్మ. ఇప్పటివరకు చేసిన సినిమాల్లో సక్సెస్ ల కన్నా ఫ్లాపులే ఎక్కువ అయినా కూడా అమ్మడు ఎక్కడ కాన్ఫిడెన్స్ లూజ్ అవ్వట్లేదు. అందుకే వచ్చిన పాత్రకు తన డెడికేషన్ చూపించి పాత్రకు కొత్త వన్నె తెస్తుంది. ప్రస్తుతం రీతు వర్మ శ్రీ విష్ణుతో శ్వాగ్ సినిమాలో నటించింది. సినిమాలో ఆమెది చాలా ఇంపార్టెంట్ రోల్ అని తెలుస్తుంది. మూడు తరాల కథలతో వస్తున్న శ్వాగ్ సినిమాలో రీతు వర్మ కూడా రెండు వేరియేషన్స్ ఉన్న పాత్రలో నటించింది. ఐతే ముఖ్యంగా ఒక పాత్ర కోసం అమ్మడు చాలా వెయిట్ లాస్ అయినట్టు తెలుస్తుంది. శ్వాగ్ సినిమాలో రుక్మిణి దేవి పాత్ర కోసం రీతు వర్మ చాలా బరువు తగ్గారట. సినిమా కోసమే తను చేస్తున్న పాత్ర కోసమే రుక్మిణి వెయిట్ లాస్ అయినట్టు తెలుస్తుంది. సినిమా కోసం ఆమె చూపించే డెడికేషన్ చూసిన కొందరు ఇలాంటి వారికి తప్పకుండా సక్సెస్ రావాలని అంటున్నారు. బాలయ్య వారసుడి డెబ్యూకి 100 కోట్లు! వరుస సక్సెస్ లతో ఫాం లో ఉన్న శ్రీ విష్ణు శ్వాగ్ తో హ్యాట్రిక్ కొడతాడా.. కెరీర్ లో అసలు దూకుడు లేని రీతు వర్మ కెరీర్ లో జోష్ వచ్చేలా చేస్తాడా అన్నది చూడాలి. శ్వాగ్ సినిమాతో రీతు వర్మ తిరిగి ఫాం లోకి రావాలని ఆమె ఫ్యాన్స్ కూడా కోరుతున్నారు. అక్టోబర్ 4న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. హసిత్ గోలి డైరెక్ట్ చేసిన శ్వాగ్ సినిమా రిజల్ట్ మీద చిత్ర యూనిట్ అంతా సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

# జ్యోతి రాయ్.. బెడ్‌పై స్టన్నింగ్‌గా!



జ్యోతి రాయ్.. ఈ మధ్య సోషల్ మీడియాలో బాగా వినిపిస్తున్న పేరు. గుప్పెడంత మనసు సీరియల్ తో ఈ కన్నడ బ్యూటీ ఫుల్ పాపులర్ అయింది. ఆ సీరియల్ లోని జగతి పాత్రతో కన్నడ నాట దక్కించుకోలేని క్రేజ్ ను ఇక్కడ సంపాదించుకుంది. సీరియల్ లో చీరకట్టులో అమ్మతోపాటు టీచర్ రోల్ లో ఎంతో పద్ధతిగా కనిపించింది. కానీ సోషల్ మీడియాలో అందాల ప్రదర్శనతో కుర్రకారును నిద్ర పట్టకుండా చేస్తోంది. ప్రస్తుతం సీరియల్ నుంచి బయటకొచ్చిన ఈ బ్యూటీ.. రెండు ప్రాజెక్టుల్లో నటిస్తోంది. ఏ మాస్టర్ పీస్ మూవీతో పాటు ప్రెట్టీ గర్ల్ వెబ్ సిరీస్ లో యాక్ట్ చేస్తోంది. త్వరలోనే ఈ రెండు కూడా రిలీజ్ కానున్నాయి. అయితే ఏ మాస్టర్ పీస్ సినిమా సమయంలో ఆ మూవీ డైరెక్టర్ సుకు పూర్వాజ్ తో ప్రేమలో పడింది. ఆ తర్వాత తన ఇన్ స్టా హ్యాండిల్ పేరును జ్యోతి పూర్వాజ్ గా మార్చేసుకుంది. ఇటీవల సుకు పూర్వాజ్ ను పెళ్లి చేసుకుని కొత్త లైఫ్ మొదలుపెట్టింది. ఈ విషయం ఆమెనే చెప్పింది. ఆ మధ్య సుకు క్రియేట్ చేసిన సింబల్ ను ఎదపై టాటూగా వేయించుకుంది. అందుకు సంబంధించిన వీడియోను కూడా షేర్ చేసింది. దీంతోపాటు వీరిద్దరి రొమాంటిక్ ఫోటోలు సోషల్ మీడియాలో ఎప్పుడూ ట్రెండ్ అవుతూనే ఉంటాయి. అయితే జ్యోతికి 20 ఏళ్ల వయసులోనే వివాహం జరిగినా కొన్ని కారణాల వల్ల విడాకులు తీసుకుంది. మరోవైపు, సోషల్ మీడియాలో జ్యోతి.. గ్లామర్ కు షో బౌండరీలు లేవు. ఎప్పటికప్పుడు పొట్టి డ్రెస్సులో పోజులు ఇస్తూ హీటెక్కిస్తుంటోంది. కుర్రకారు మతులు పోగుడుతుంటోంది. స్కిన్ షోతో కంప్లీట్ ఫిదా చేస్తుంటోంది. అందానికి పర్యాయ పదం తానేనని ప్రూవ్ చేసుకుంటోంది. ఘాటైన అందాలతో మత్తెక్కిస్తుంటోంది. తన ఎద అందాలతో నెటిజన్లను కవ్విస్తుంటోంది. తాజాగా కొత్త ఫొటో షేర్ చేసింది జ్యోతి రాయ్. బ్లాక్ కలర్ సింగిల్ పీస్ డ్రెస్ లో బెడ్ పై కూర్చుని థైస్ షో చేసింది. హెయిర్ లీవ్ చేసి.. తన చూపులతో అందరినీ క్లీన్ బౌల్డ్ చేస్తోంది. జ్యోతి నయా ఫొటోకు నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. రోజురోజుకు జ్యోతి డ్రెస్ సైజ్ తగ్గిపోతుందని కామెంట్లు పెడుతున్నారు. మొత్తానికి ఈ కన్నడ బ్యూటీ భవిష్యత్తులో ఎలాంటి అవకాశాలు దక్కించుకుంటుందో చూడాలి.



# మెహరీన్ మళ్లీ మత్తెక్కించే బ్యూటీతో!

కెరీర్ ఆరంభంలో అమ్మడు బొద్దు అందంతోనే బోలెడంత పాపులారిటీ దక్కించుకుంది. అటుపై కొన్నాళ్లకి సన్నజాజి సోయగంలా మారిపోయి కొత్త అనుభూతిని పంచింది. ఈ రెండు దశల్లోనూ మెహరీన్ తెలివిగా సక్సెస్ అయింది. చబ్బీ లుక్ నుంచి స్లిమ్ లుక్ లోకి మారేసరికి ఇమేజ్ పై ప్రభావం పడుతుందని భావించింది గానీ అలా జరగ లేదు. తాజాగా అమ్మడు ఆ రెండు లుక్ ల్ని బ్యాలెన్స్ చేస్తూ ఓ ఫోటోని మార్కెట్ లోకి వదిలింది. ఇదిగో ఇక్కడున్న ఫోటోని చూస్తే ఆ వ్యత్యాసం ఏంటి? అన్నది స్పష్టంగా అర్ధమవుతుంది. మెహరీన్ ఈ పిక్ లో మరీ చబ్బీ లుక్ లో కాకుండా...టూమచ్ గా సన్నగాను కూకుండా మీడియం లుక్ ని మెయింటెన్ చేసింది. చిట్టిపొట్టి దుస్తుల్లో మెహరీన్ ముస్తాబైన విధానం ఆకర్షిస్తుంది. నుదిటిన ముత్యాల పాపిడి బొట్టు.. జెడని సైత అదే డిజైన్ తో ఎంతో అందంగా మలిచింది. డ్రెస్ ని మ్యాచ్ చేస్తూ చేతికి ధరించిన గాజులు అంతే అందంగా కనిపిస్తున్నాయి. చెవులకు పెట్టిన దిద్దులు ప్రతీది మెహరీన్ ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. మెహరీన్ అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. లుక్స్ ప్రెట్టీ అంటూ పొగిడేస్తున్నారు. ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే సినిమాల జోరు తగ్గిన సంగతి తెలిసిందే. మూడేళ్ల క్రితం వరకూ స్పీడ్ గా సినిమాలు చేసిన అమ్మడు ఇప్పుడంత వేగంగా చేయడం లేదు. ఈ మూడేళ్ల కాలంలో కేవలం ఏడాదికి ఒకటి చొప్పున ఒక సినిమానే చేసింది. అందులో ఎఫ్ -3 తప్ప మిగిలిన రెండు చిత్రాలు ఆశించిన ఫలితాలు సాధించలేదు. స్పార్క్ లైఫ్...మంచి రోజులే సినిమాలు డిజాస్టర్లగా తేలాయి. ప్రస్తుతం తెలుగులో అవకాశాలేవు. తమిళ్ లోనూ ఛాన్సులు కనిపించలేదు. కన్నడలో మాత్రం ఓ సినిమా చేస్తుంది. ఆ ప్రాజెక్ట్ కూడా డిలే అవుతుంది.



# నింగిలోన చందమామ కిందకు దిగొచ్చిందా..?

సవ్యసాచితో తెలుగు తెరకు పరిచయమైన నిధి అగర్వాల్ అంతకుముందే తన సోషల్ మీడియా క్రేజ్ తో సౌత్ లో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. క్రికెటర్ తో డేటింగ్ వార్తలతో అమ్మడి గురించి మరింత మందికి తెలిసింది. అక్కినేని హీరోతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నిధి ఇస్మార్ట్ శంకర్ హిట్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమాలో నిధి అందాలను పూరీ పర్ఫెక్ట్ గా వాడుకున్నాడు. ఇస్మార్ట్ శంకర్ తర్వాత కెరీర్ దూకుడు చూపిస్తుంది అనుకుంటే అమ్మడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తూ వస్తుంది. తెలుగు కన్నా తమిళ పరిశ్రమ మీద ఎక్కువ దృష్టి పెట్టిన నిధి అగర్వాల్ అక్కడ క్రేజీ ఫ్యాన్స్ ని ఏర్పరచుకుంది. నిధి కోసం అక్కడ అభిమాన సంఘాలు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారంటే కోలీవుడ్ లో అమ్మడి క్రేజ్ ఏంటన్నది అర్థం చేసుకోవచ్చు. గల్లా అశోక్ లీడ్ రోల్ లో చేసిన హీరో సినిమాలో నటించిన నిధి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రిష్ కాంబోలో వస్తున్న హరి హర వీరమల్లు సినిమాలో కూడా నటిస్తుంది. తెలుగులో అవకాశాలు రావట్లేదా లేదా తనే వద్దనుకుందా అన్నది తెలియదు కానీ నిధి ఇన్ స్టా ప్రమోషన్స్ తోనే రెండు చేతులా సంపాదిస్తుందని తెలుస్తుంది. అందుకే సినిమాల కన్నా ఇదే మంచి సోర్స్ అని సోషల్ మీడియా ప్రమోషన్స్ చేస్తూ వస్తుంది. ఇక ప్రొడక్ట్ ప్రమోషన్స్ తో పాటుగా నిధి చేసే గ్లామర్ ఫోటో షూట్ ఫాలోవర్స్ కి మాంచి కిక్ ఇస్తుంది. ప్రతి హీరోయిన్ ఇన్ స్టాగ్రాం లో ఫోటో షూట్స్ చేస్తుంటారు. కానీ కొందరికి మాత్రమే రెగ్యులర్ ఫాలోవర్స్ ఉంటారు. అలాంటి భామల్లో నిధి అగర్వాల్ ఒకరు. లేటెస్ట్ గా అమ్మడు మూన్ లైట్ కలర్ శారీలో అందాలను వెదచల్లుతుంది. కట్టింది శారీనే అయినా ఆమె చేస్తున్న గ్లామర్ ట్రీట్ నెక్స్ట్ లెవెల్ అని చెప్పొచ్చు. ఇక నిధి చేసిన ఈ ఫోటో షూట్స్ కి నింగిలోన చందమామ భూమీదకు వచ్చిందేంటి అంటూ క్రేజీ కామెంట్స్ పెడుతున్నారు. తెలుగు తమిళ భాషల్లో క్రేజీ ఫాలోవర్స్ ఉన్న నిధి ఇలా ఫోటో షూట్స్ తోనే కాదు సినిమాలతో కూడా అలరిస్తే ఇంకాస్త బాగుంటుందని అనుకుంటున్న వారు ఉన్నారు. నిధి కొద్దిగా కాన్సెంట్రేట్ చేస్తే చాలు కానీ అమ్మడు టాప్ ప్లేస్ కి వెళ్లే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.